




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 18 నవంబర్ 2025


## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామానికి చెందిన భవాని, మరియమ్మ, మమత, రామకళ, శైలజ, మల్లీశ్వరి, లక్ష్మి తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డీఓ, పీడీ హౌసింగ్ అధికారులకు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మంలోని అబ్దుల్ కలాం ఆజాద్ స్వయం సహాయక సంఘం తరపున నిర్వహిస్తున్న షాప్ రెంట్ తగ్గించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మెడికల్ సూపరింటెండెంట్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలంలో వల్లభి గ్రామ యువత గ్రామంలోని గ్రంథాలయం పరిశీలించి మూసి ఉంచిన బి.డి.సి. సెంటర్ ను ప్రారంభించి యువత పోటీ

2లో

### ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై

## ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి....

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**-ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారుల తనిఖీ సంబంధిత అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్లు**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మండల ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం చేపట్టిన తనిఖీ సంబంధిత అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు .ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు మండల పరిధిలో కట్టుదిట్టంగా అమలు జరిగేలా మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని ఆదేశిం చారు. మండల పరిధిలో ప్రతిపాదించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభిం చాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం అమలు తీరును నిర్దిష్టంగా పరిశీలించాలని

2లో

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో

## నాగులవంచ రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలు

**- విజయవాడ- డోర్నకల్ ప్యాసింజర్ రైలు హాల్ట్ పునరుద్ధరణ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాం రెడ్డి ప్రత్యేక చొరవతో నాగులవంచ రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు సమకూరాయి. ఈ ప్రాంతం నుంచి తరచూ.. మధిర, ఖమ్మం, కొండపల్లి, విజయవాడ, హైదరాబాద్ లకు వివిధ పనుల మీద ప్రజలు, ఉన్నత విద్య కోసం విద్యార్థులు వెళుతుంటారని.. కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఎంపీ రఘురాం రెడ్డి రైల్వే జీఎం దృష్టికి గతంలో తీసుకెళ్లారు. నిజాం కాలం నాటి ఈ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు కల్పించాలని, పలు సర్వీసులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ హుటాహుటిన పనులు చేయించారు. స్టేషన్ లో అదనంగా లైట్లు, బెంచీల ఏర్పాటు మూడో లైన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పుడున్న బెంచీలకు అదనంగా ప్లాట్ ఫామ్ -1 వద్ద పనులు చేపట్టినట్లు రైల్వే జీఎం తెలిపారు. స్టేషన్ భవనాన్ని ఆధునికీకరించామని, బుకింగ్ కౌంటర్ లో ఎల్ఈడి లైట్, ఒకటో ప్లాట్ ఫార్మ్ వెంట 14 లైట్లు,

2లో

## రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపం లేకుండా చూడాలి ..

**- మంత్రి తుమ్మల సహకారంతో డివిజన్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు.**

**- కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ.**

2లో



## ఖమ్మంలో ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు

**- గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కవి సమ్మేళనంలో కవులకు సన్మానం**

2లో



## నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందిస్తాం...

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-సింగరేణి మండలం బాజుమల్లాయి గూడెం, రేలకాయపల్లి గ్రామాలలో భూ సేకరణ పరిహారం రేటు నిర్ధారణకు రైతులతో చర్చించిన అదనపు కలెక్టర్**

2లో






# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందిస్తాం...

## – అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

మొదటిపేజీ తరువాయి

సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందిస్తామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లో సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ పరిహారం రేటు నిర్ధారణ కు సంబంధిత రైతులతో అదనపు కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరించామని అన్నారు. బాజుమల్లాయిగూడెం గ్రామంలో ఎకరానికి 2 లక్షల 70 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 40 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 10 లక్షల 80 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించిందని అన్నారు. ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద 64 వేల రూపాయలు కలిపి మొత్తం 11 లక్షల 44 వేలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపారు. రేలకాయపల్లి గ్రామంలో ఎకరానికి 2 లక్షల 92 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 85 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 11 లక్షల 70 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించిందని అన్నారు. ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద 70 వేల 390 వేల రూపాయలు కలిపి మొత్తం 12 లక్షల 40 వేల 390 రూపాయలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపారు. 2022 నుంచి భూముల ధరల సవరణ జరగలేదని, భూముల ధరల సవరణ జరిగినా కూడా 10 నుంచి 15 శాతం కంటే ఎక్కువ పెరగదని, రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ జిల్లా కలెక్టర్ ప్రతి సంవత్సరం 11 శాతం చొప్పున పెంచి ఎకరం విలువ 3 లక్షల 59 వేల అవుతుందని, వీటికీ 4 రెట్లు పెంచి 14 లక్షల 37 వేలు, అదనపు విలువ పెంచితే 14 లక్షల 50 వేల వరకు మాత్రం పరిహారం ఇచ్చేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చివరికి బాజుమల్లాయిగూడెం గ్రామ రైతులకు ఎకరానికి 15 లక్షలు, రేలకాయపల్లి గ్రామ రైతులకు ఎకరానికి 16 లక్షల రూపాయలు భూమికి పరిహారం అందుతుందని అన్నారు. భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల, చెట్లు, ఇతర నిర్మాణాలకు విడిగా పరిహారం అందిస్తామని అన్నారు. ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసిన తేది ముందు నుంచి 3 సంవత్సరాల వరకు లావాదేవీలు పరిశీలించి సరాసరి ధర నిర్ణయించడం జరిగిందని అన్నారు. భూములలో ఏవైనా పరికరాలకు, నిర్మాణాలకు పరిహారం మిస్ ఐతే దరఖాస్తు అందిస్తే మరోసారి పరిశీలించి పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు. రైతులను అనవసరంగా మభ్యపెట్టి మోసం చేయాలనే ఉద్దేశం జిల్లా యంత్రాంగానికి లేదని, రైతుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, చర్చించి సాధ్యమైనంత మేరకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ ఎకరానికి 35 నుంచి 40 లక్షల చొప్పున పరిహారం ఇప్పించాలని, భూములను కోల్పోవడం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని అన్నారు. భూమిలో ఉన్న పైప్ లైన్, చెట్లు, ఇతర పరికరాలు, డ్రిప్ సిస్టం వివరాలు సరిగ్గా నమోదు చేసి పరిహారం అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపం లేకుండా చూడాలి ..

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్





సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపం లేకుండా చూడాలని అధికారులను 46 డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో స్థానిక సారధి నగర్ మెయిన్ రోడ్ లో సోమవారం జరుగుతున్న సీసీ రోడ్ల పనులను వారు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. మంత్రి తుమ్మల సహకారంతో డివిజన్ ని సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనులు చేస్తున్నామని, జరిగే పనులు పూర్తి నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు సూచించారు.

రోడ్లు వేసిన తర్వాత తప్పనిసరిగా క్రమం తప్పకుండా నీళ్లు పోయాలని తెలిపారు. అధికారులను దగ్గర ఉండి పనులను పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, ఎమ్మె రామకృష్ణ, చించు వెంకటేశ్వర్లు, సెల్వం జ్ఞానేశ్వర్, అద్దంకి కృష్ణ, వినోద్, జానీ, ముసలయ్య, ఆముదాల వెంకటనారాయణ, కోటమ్మ, శోభ తదితర స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన అడిషనల్ డీసీపీ లా&అర్డర్

ఖమ్మం (సూర్య బ్యూరో):



గత రాత్రి రఘునాథ పాలెం మండలం, ఈర్ల పూడి వైకుంఠధామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటన ప్రాంతాన్ని టౌన్ ఏసీపీ రమణమూర్తి తో కలసి అడిషనల్ డీసీపీ లా -అర్డర్ ప్రసాద్ రావు సందర్శించి విచారణ జరిపారు. కొణిజర్ల మండలం ఉప్పలచలక కు పత్తి తీసేందుకు కూలీ పనులకు వచ్చినతిరుమలాయపాలెం మండలం చంద్రుతండా గ్రామానికి చెందిన ఎనిమిది మంది కూలీలు పనులు ముగించుకొని రెండు ఆటోలలో తిరిగి వెళుతున్న క్రమంలో ఆదివారం రాత్రి రఘునాథపాలెం మండలం, ఈర్లపూడి వైకుంఠధామం వద్ద రోడ్డుపైకి గేదెలు అడ్డ రావడంతో ఆటోలు ప్రమాదానికి గురై అదుపుతప్పి పల్టీ కొట్టడంతో గాయాలైన కూలీలను ప్రభుత్వ హాస్పటల్ తరలించారు. తీవ్ర గాయాలు అయిన బోడ నాగమ్మ (44) అనే మహిళ మృతి చెందారు.

## విశ్వ కర్మల వన సమారాదనుకు హాజరైన గుండాల కృష్ణ



ఖమ్మం (సూర్య బ్యూరో):

కార్తీక మాసం సందర్భంగా విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధన కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సృష్టి కర్త లు అయిన విశ్వ కర్మలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. మిగతా బీసీ కులాలు కలుపుకొని రాజ్యాధికారం కోసం కృషి చేయాలనీ సూచించారు. అనంతరం సంఘం నాయకులను కృష్ణ ను ఘనంగా సన్మానించారు..

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

మొదటిపేజీ తరువాయి

పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సెక్రటరీ గ్రంథాలయ సంస్థకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ షేక్ జాన్ బీ రోటరీ నగర్ లో ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను తొలగించుటకు దరఖాస్తు సమర్పించగా ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి....

మొదటిపేజీ తరువాయి

అన్నారు. విద్యా సంస్థలను తనిఖీ చేస్తూ అక్కడ పారిశుధ్య నిర్వహణ, భోజన నాణ్యత, పిల్లలకు అవసరమైన వసతుల కల్పన వంటి అంశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో నాగులవంచ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు

మొదటిపేజీ తరువాయి

సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విజయవాడ–డోర్నకల్ సర్వీస్ కు హాల్ట్ సౌకర్యం ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి విజ్ఞప్తి మేరకు.. నాగులవంచ రైల్వే స్టేషన్ లో విజయవాడ– డోర్నకల్ ప్యాసింజర్ రైలుకు హాల్ట్ సౌకర్యం కల్పించినట్లు జీఎం తెలిపారు. గత నెల 25వ తేదీ నుంచే ఇది అమలవుతున్నట్లు పేర్కొన్నారు.

**ఎంపీ రఘురాం రెడ్డికి రైల్వే ప్రయాణికుల కృతజ్ఞతలు**

దశాబ్ద కాలంగా నాగులవంచ రైల్వే స్టేషన్ లో అనేక సమస్యలు నెలకొన్నాయని.. ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి.. వాటి పరిష్కారానికి కృషి చేశారని నాగులవంచకు చెందిన పలువురు రైల్వే ప్రయాణికులు, నాగులవంచ పరిసర గ్రామాల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. మేరకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మంలో ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు



మొదటిపేజీ తరువాయి

ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు . నాలుగవ రోజు కవి సమ్మేళనం తో పాటు డాక్టర్ బాబు రత్నాకర్ యోగా కార్యక్రమం నిర్వహించారు . ఈ కవి సమ్మేళనంలో కవులు ఎలగందుల దేవయ్య , షేక్ షఫీ , వి పురుషోత్తం , విజయరాజు , రాజా ప్రతాప్ , లెనిన్ శ్రీనివాస్ , నామ పురుషోత్తం , రాచమల్లు ఉపేందర్ , సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్ లు కవి సమ్మేళనంతో అలరించారు . ఈ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి , గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కెవిఎస్ఎల్ ఎన్ రాజు , సెక్రటరీ ఇమామ్ , గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ , ఎస్ లలిత కుమారి , సుమలత , విజయ కుమారి , నాగలక్ష్మి , రవిబాబు , భూక్యా బాబు , సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విజయ ఇంజినీరింగ్ కాలేజ్‌లో రెనాల్ట్-నిస్సాన్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతం..

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

విజయ ఇంజినీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైవ్ విజయవంతమైంది. కళాశాలలో ఈసీఈ మరియు ఈఈఈ విభాగాల ఫైనల్ ఇయర్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ప్రముఖ అంతర్జాతీయ ఆటోమొబైల్ సంస్థ రెనాల్ట్-నిస్సాన్ ప్రత్యేక ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. పరిశ్రమలో వేగంగా పెరుగుతున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఈ ప్లేస్‌మెంట్ కార్యక్రమానికి ఫైనల్ ఇయర్ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై ఉత్సాహంగా డ్రైవ్ లో పాల్గొన్నారు.రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్‌ఆర్ రౌండ్స్ వంటి ఎన్నో దశల ఎంపిక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన నలభై (40)మంది విద్యార్థులు రెనాల్ట్%-%నిస్సాన్ కంపెనీలో ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి పారుపల్లి విజయలక్ష్మి ఎంపికైన ఫైనల్ ఇయర్ విద్యార్థులను అభినందిస్తూ వారికి ఆఫర్ లెటర్ అందించారు.ఈ విజయాన్ని వారి కృషి, పట్టుదల మరియు విద్యా ప్రమాణాలను ప్రతిబింబించే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు.విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించి మరిన్ని ఉన్నత స్థాయిలను చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. చిన్నయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి సంస్థల్లో కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం చాలా గర్వకారణమని అన్నారు.విద్యార్థుల నైపుణ్యవృద్ధికి కళాశాల




ఎల్లప్పుడూ కట్టుబడి ఉందనిఈ విజయవంతమైన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను సమర్థవంతంగా నిర్వహించిన విజయ ఇంజినీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ మరియు ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ అయేషా తరనుమ్ ని వైస్ చైర్‌పర్సన్ మరియు ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు శిక్షణ, మార్గదర్శకత,మాక్ ఇంటర్వ్యూలతో ప్లేస్‌మెంట్‌కు సిద్ధం చేసినందుకు ఆమె కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ డీన్ శ్రీనివాస్,ఏవోడాక్టర్ ఫరీద్ బాబా,ఈసీఈ,ఈఈఈ విభాగాల శాఖాధిపతులు, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించి అభినందించారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ గేమ్స్‌లో మైనార్టీ గురుకుల విద్యార్థులు ప్రతిభ



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

హైదరాబాదు లో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ గేమ్స్ లో సత్తుపల్లి మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు షేక్ .షరీఫ్ (లాంగ్ జంప్)అండర్ 17 , బానోత్ సురేంద్ర బాబు (400మీ)రన్నింగ్ అండర్14 , షేక్.అయాజ్ (చెస్)అండర్19 లో మంచి ప్రతిభ కనబరిచి ఎస్‌జిఎఫ్ సర్టిఫికెట్లు ను సాధించారు. వీరి ప్రతిభను కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య మరియు కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్ట.



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

కార్తీక సోమవారం సందర్భంగా బేతుపల్లి గ్రామం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ భక్తులు తో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి,బేతుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, సత్తుపల్లి పట్టణం, మండలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రుపట్లలో జోరుగా ధాన్యం కొనుగోలు

## - 50 శాతం కొనుగోలు చేసిన సొసైటీ

కల్లూరు నవంబర్ 17 (సూర్య న్యూస్)





చెన్నూరు సొసైటీ పరిధిలోని చందుపట్ల గ్రామంలో సొసైటీ ఆధ్వర్యం లో ధాన్యం కొనుగోలు జోరుగా సాగుతుంది .గత 15 రోజుల నుండి 50% పైగా ధాన్యం కొనుగోలు చేసినట్లు రైతులు తెలిపారు .ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వచ్చే పది రోజుల్లో పూర్తిగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వము నుండి మద్దతు ధర సకాలంలో అందుతుందని వారు తెలిపారు. మండల వ్యాప్తంగాచంద్రుపట్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు ఎక్కువ శాతం జరిగింది ,గన్ని సంచులు సరఫరా లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుతున్నాయని సంబంధిత రైతులు తెలిపారు.

# మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందు.యం ఎల్ ఏ. కోరం కనకయ్య

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



గోవింద్రాల బంజర కు చెందిన మాజీ ఎంపీటీసీ సునీత అ త్త, మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీ నారాయణ మాతృమూర్తి బొడ్డు స క్కుబాయి మృతి చెందారు. వారి కుటుంబాన్ని సందర్శించి. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వారికి మనోధైర్యం కల్పించారు.ఇన్నాళ్లు పెద్ద దిక్కుగా ఉ న్న ఆ కుటుంబానికి ఆమె లేని లోటు తీ ర్చలేనిదని విచ్చార వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు సింగ్. ఎల్లమద్ది నరసింహారావు. గుగులోతు చింటూ. నరసింహ చారి. గంగారపు నాగేశ్వరరావు. ఇమామ్ బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీనివాస్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన గుండాల కృష్ణ



ఖమ్మం (సూర్య బ్యూరో):

రాష్ట్ర మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఖమ్మంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన బీసీ రిజర్వేషన్ల అమలు,జిల్లాలో బీసీ లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై చర్చించారు.ఈ కార్యక్రమం లో బీసీ సంఘాల నాయకులు బొమ్మా రాజేశ్వర రావు,అమరగాని వెంకన్న,పగడాల నాగరాజు , బిచ్చాల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు..

# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

## - మాజీ ఎంపీ నామ ప్రగాఢ సంతాపం

ఖమ్మం (సూర్య బ్యూరో):




సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన అనేక మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మక్కా యాత్ర ముగించుకొని మదీనా వెళ్తున్న సమయం లో వారు ప్రయాణిస్తున్నా బస్సు డిజిల్ ట్యాంకర్ ను ఢీకొని భారతీయ యత్రికులు సజీవ దహనమైన ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల కు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే, గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించే విధంగా సౌదీ అధికారులతో మరియు భారత్ రాయబార కార్యాల యంతో సమన్వయం చేసి బాధిత కుటుంబాలకు సహాయం అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఛాంబర్‌లో మరోసారి మాటేటి ప్రభంజనం



ఖమ్మం (సూర్య బ్యూరో):

నిన్న జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజారిటీ 679 ఓట్లతో కురవెల్ల ,గుడవర్తి ప్యానెల్ నుండి సెంట్రల్ ఈసీ గా మాటేటి కిరణ్ కుమార్ గెలుపొందారు . ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ అవకాశం కల్పించిన కురవల్లి ప్రవీణ్ కుమార్ , గొడవర్తి శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . అలాగే ఓట్లు వేసి గెలిపించిన వారికి ప్రత్యేకంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు . అదేవిధంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ సర్వ సభ్యులకు ఎల్లప్పుడూ మా మాటేటి కుటుంబం అండగా ఉంటుందని , సర్వ సభ్యుల ప్రేమ , అభిమానం , ఆప్యాయత ఎప్పటి లానే ఎల్లప్పుడూ మా మాటేటి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు .

# జనావాసాల మధ్య వైన్ షాపును తొలగించండి

**– ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చిన చెన్నూరు గ్రామ ప్రజలు**

**కల్లూరు నవంబర్ 17 (సూర్య న్యూస్)**



మండల పరిధి చెన్నూరు ప్రధాన సెంటర్లో జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన వైన్ షాపును తొలగించాలని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో చెన్నూరు గ్రామ ప్రజలు అధికారులకు దరఖాస్తు అందించారు.ప్రజావాణి తో పాటు ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందించారు. వైన్ షాప్ జనావాసాల మధ్య ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారని, రోడ్డుకు ఇరువైపులా మోటార్ సైకిల్ పెట్టడం వల్ల ట్రాఫిక్కు ఇబ్బంది అవుతుందని ఇండ్ల మధ్య తాగిన సీసా బాటిల్ పడేస్తున్నారని, పొలాలకు వెళ్లి వచ్చే వారు ముందు బాబులను చూసి భయపడుతున్నారని అంతే కాకుండా దుక్కిటేడ్లు వైన్ షాప్ ముందు జనాలని చూసి బెదిరిపోతున్నాయని వారి ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ఆడపిల్లలు ఉన్నారని, వారి రక్షణ నిమిత్తం అధికారులు స్పందించి అట్టి వైన్ షాపును వేరే ప్రాంతంలోకి తరలించాలని ప్రభుత్వ అధికారులను వేడుకున్నారు.

# జర్నలిస్ట్ సతీమణిని పరామర్శించిన ఐజెయు నాయకులు

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



డోర్నకల్ దిశ జర్నలిస్ట్ రామకృష్ణ సతీమణి రాధను ఐజెయు నాయకులు టిఆర్ ఆర్ ఆసుపత్రిలో పరామర్శించారు. ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడి ఖమ్మం టిఆర్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డోర్నకల్ దిశ జర్నలిస్ట్ రామకృష్ణ సతీమణి రాధను వైద్యాశాలను సందర్శించిన ఐజెయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోలకట్ల రామనారాయణ, జిల్లా అధ్యక్షులు ఏనుగ వెంకటేశ్వర రావు, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస రావు, నాయకులు యెగినాటి మాధవ్, టిఆర్ఆర్ ఆసుపత్రి చైర్మన్ తోట రామారావులు పరామర్శించి, రాధకు,ఆమె భర్త రామకృష్ణకు ధైర్యం చెప్పారు.అనంతరం డాక్టర్ను కలిసి రాధ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

# మార్కర్స్ నూతన కార్యవర్గం

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ మార్కర్ అసోసియేషన్ సంఘం వారి ఆధ్వర్యంలో 5వ కార్తీక మాస వన సమారాధన మహోత్సవం సోమవారం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా సంఘము నూతన పాలక వర్గాన్ని సంఘం గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్ వేంపటి వెంకటేశ్వర్లు సంఘం గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ ఆధ్వర్యంలోలినూతన పాలకవర్గాన్నిఎన్నుకోవడం జరిగింది.

**నూతన పాలక వర్గం సభ్యులు**

1.అధ్యక్షుడు నూనావత్ కిషన్, 2సెక్రటరీ షేక్ జానీ, 3ఉప అధ్యక్షులు. పాషా, 4.ఉప అధ్యక్షులు (1) కత్రం శేషగిరి, 5కోశాధికారి ఆకుల సైదులు, 6... కోశాధికారి (1) ఎం. రామ్మూర్తి, 7... జెయింట్ సెక్రటరీ ఎన్ నర్సిరావు, 8.. జాయింట్ సెక్రటరీ (2)హనుమంతరావు, 9.. కార్యవర్గ సభ్యులు శ్రీను . దిలీప్ శ్రీకాంత్,వెంకటేష్ రమేష్ అంజి ఫయాజ్ఖహాన్ అలీమ్ ఈ సందర్భంగా సంఘము ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించిన తదుపరి భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తాం...

**-జాగృతి జనం బాటలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జాగృతి జనం బాట పేరిట పర్యటన మొదలు పెట్టిన విషయం విధితమే. ఈ పర్యటనకు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆమె బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, తెలంగాణ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ చివరి వారంలో కవిత యాత్రను ప్రారంభించి, బీసీల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన అంశంగా ఆమె రాష్ట్రం అంతటా విద్యార్థులు, మేధావులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజల సమస్యలు, వారికి జరిగిన అన్యాయం గురించి తెలుసుకొని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించడానికి ఆమె వెనకాడటం లేదు.దీనిలో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో ఆమె పర్యటించారు. మొదటగా నియోజకవర్గంలో ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో వేయించేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంలో గత ప్రభుత్వం లెదర్ పార్క్ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి లెదర్ పార్క్ సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.తాజా రాజకీయ





పరిణామాల దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేసి పార్టీ నుంచి బయటకు వచ్చిన తర్వాత చేసే ఈ యాత్ర మరింత ప్రాధాన్యతను పొందింది.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**-ఏఐటీయూసీ**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ నవంబర్ 17 :**



మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికుల వేతనాలు బిల్లులు కోడుగుడ్డు బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ ఎంఈఓ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నుంచి ఏజెన్సీ కార్మికులకు చెల్లించాల్సిన వేతనబకాయిలు బిల్లులు కోడుగుడ్డు బిల్లులు వెంటనే చెల్లించాలని లేనిచో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. బకాయిల భారంతో ఏజెన్సీ కార్మికులు ఇబ్బందులు పడుతూ ఇటు మధ్యాహ్నం భోజనం అటు కుటుంబాల భారం తో ఇబ్బందులు పడుతున్నామని ఈ సమయంలో సంవత్సరం కావస్తున్న బిల్లుబకాయలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. అప్పో సప్పు తీసుకొచ్చి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు కార్మికులు అందిస్తున్నారని ఈ సమయంలో సంవత్సరం నుంచి అందించాల్సిన వేతన బిల్లు బకాయిలు అందక ఏమి చేయాలో అర్థం కావట్లేదని కార్మికులు సందిగ్ధంలో లోఉన్నారు. ఈ సమయంలో ప్రభుత్వం సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని తీసుకొచ్చే ఆలోచనను విరమించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వేతనాలు 10,000 ఇస్తానన్న హామీని అమలు పరచాలని ఈ విధంగా ఈ వారంలో రోజుకో నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. తర్వాత పోస్ట్ కార్డు ఉద్యమంతో ముఖ్యమంత్రికి విన్నపాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐటీయూసీ నాయకులు దామాల దయాకర్ రావు, జిల్లా మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు పాగా సత్యవతి, కోశాధికారి వెంకటలక్ష్మి, అప్పమ్మ, నాగలక్ష్మి, కళావతి, తదితరులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ నివేదితకు అందజేశారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు



**కల్లూరు నవంబర్17(సూర్య న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం ఎంవీఐ సంఘం వెంకట పుల్లయ్య వారి తల్లిదండ్రుల 17వ వర్ధంతి సందర్భంగా కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యువ వికాసం ప్రేరణ కార్యక్రమం, రోడ్డు భద్రత, మొక్కలు నాటు కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ షకీలా భాను అధ్యక్షతన నిర్వహించిన ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా సిహెచ్ వి శివప్రసాద్, ఎం వి ఐ వెంకట పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ వి శివప్రసాద్ మాట్లాడుతూ విదార్థుల మానసిక స్థితి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పై విద్యార్థుల ప్రవర్తన భవిషత్తులో యువత యొక్క ప్రాధాన్యత సమాజంపై ఎలా ఉంటుంది అనే అంశాలను వివరించారు.

ఎం.వి.ఐ వెంకట పుల్లయ్య టీజీవో అధక్షులు మాట్లాడులకు రొడ్డు భద్రత మానవాళికి మొక్కలు ఏ విధంగా ఉపయోగపడతాయో ప్రమాదాలు జరగకుండా ప్రమాదాలు ఎలా నివారించాలో పలు అంశాలను విద్యార్థులకు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి సహాయా సహకారాలు అందించాలో క్షతగాత్రులను ఎలాంటి చికిత్స అందించాలి తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరై, ఉత్తమ ఉత్తీర్ణత సాధించాలని చదువు యొక్క ప్రాముఖ్యతను సమాజంలో చదువుకున్న గౌరవాన్ని వివరించారు. విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించి, తమ భవిష్యత్తుకు వారే పునాదులు వేసుకోవాలని జీవితంలో ఏది సాధించాలన్న చదివే ముఖ్యమని, బావి భారత పౌరులు మీరే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కిరణ్,వీరబద్రం, ప్రసన్న, శ్రీరాములు, రాజు కళావతి, రంజిత్, రషాదేవి,లయన్స్ క్లబ్ కొత్తగూడెం మిలీనియం అధ్యక్షులు లయన్ బొక్క శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ కల్లూరు అధ్యక్షులు లయన్ నాగేంద్ర బాబు, లయన్ లీడర్స్ లయన్ జె బి మోహన్, లయన్ రాజయ్య గబ్బెట, లయన్ నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు

# అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు

– కేక్ కట్ చేసిన మల్లి బాబు యాదవ్ సింహాద్రి యాదవ్

కామేపల్లి, (మేజర్ న్యూస్):

ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ విజయంతో గెలిచిన నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం నాడు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. నవీన్ యాదవ్ 42వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు కేక్ కట్ చేయడం జరిగింది. యాదవులు ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యాదవ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించడం జరిగిన రోజు నుండి రాష్ట్రంలోని యాదవులంతా నవీన్ యాదవ్ గెలుపుని కోరుకున్నారని, దానికి తగ్గట్లుగా జూబ్లీహిల్స్ లో రాజకీయాలు వర్గాల కతీతంగా ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని, ఉప ఎన్నికల ఫలితాలు వెలువడగానే రాష్ట్రమంతటా సంబరాలు జరుపుకోవడం జరిగిందని, జూబ్లీహిల్స్ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో యాదవుల సమస్యల ను



శాసనసభలో ప్రస్తావించడానికి గాను తప్పకుండా రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రివర్గంలో అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరెన్నో పుట్టినరోజులు నవీన్ యాదవ్ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ మహిళా ప్రధాన కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి, జోనబోయిన పాపయ్య తోడేటి లింగరాజు, సత్తి వెంకన్న వాక దాని కోటేశ్వరరావు పొదిల భూపతి యాదవ్, బట్ట కోటేశ్వరరావు దొంతబోయిన రాంబాబు దొంత బోయిన ఉపేందర్, కన్నెబోయిన రవి యాదవ్ వడకళ్ల ప్రవీణ్, పాటిబ ఒల్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, నాగరాజు బత్తుల వీరబాబు, కోడి కిరణ్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున తదితర యాదవులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం

–ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండల పరిధిలో ని కామేపల్లి పెద్ద చెరువులో 100% రాయితీతో అందజేస్తున్న చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల కోసం పథకాలను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ . కామేపల్లి పిఏసిఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం. కొండాయిగూడెం చైర్మన్ ధనియాకుల హనుమంతరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బాసింగ్. మత్స్య సంఘం అధ్యక్షులు అజ్మీర రాందాస్ నాయక్ పతే మహమ్మద్. తోటకూర శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా సామగ్రి పంపిణీ

–హైకేర్ హాస్పిటల్ అధినేత జంగా నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా చేయూత

మధిర, సూర్య మేజర్ న్యూస్ :

విద్యార్థులను క్రీడలలో ప్రోత్సాహం అందించే లక్ష్యంగా హైకేర్ హాస్పిటల్ అధినేత నిజంగా నవీన్ రెడ్డి, క్రీడా చేయూత ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి వితరణ చేశారు. సోమవారం మధిరలో సామాజిక సేవలో భాగంగా తన వంతుగా ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామాగ్రి వితరణ చేశారు. పాఠశాల విద్యార్థులను ఆకట్టుకోవడంలో ఆట స్థలాలు, క్రీడా సామాగ్రి ఉపయోగపడతాయని.. ఆ దిశగా వారికి అందుబాటులో క్రీడా సామాగ్రిని, క్రీడా మైదానాలను ఉంచగలిగితే విద్యార్థులు ఆసక్తి కనబరిచే క్రీడల్లో పాల్గొనేందుకైనా పాఠశాలలకు ప్రతిరోజు హాజరవుతారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి శారీరక సౌష్టవంతో పాటు మేధస్సును పెంచుకునేలా సామాజిక సేవను అందించేందుకు హైకేర్ హాస్పటల్ ముందు ఉంటుందని ఆయన



తెలిపారు. క్రీడా చేయూత, హైకేర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మధిర మండల పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలలకు రూ. 60 వేల రూపాయల క్రీడా సామాగ్రిని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా చే యూత అధ్యక్షుడు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, ఎంఇఒ ప్రభాకర్, గూడూరు కోటి రెడ్డి, జంగా కోటి రెడ్డి, జంగా ప్రవీణ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, శ్యామ్, ప్రమీలరాణి ఎస్టీఎఫ్ జిల్లా కార్యదర్శి రామారావు, పిడి చిన్నీ, రంజాన్, విజ్జి, హర్షిత, అపర్ణ, నరసింహారావు, చైతన్య, వీర రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్‌ను పరామర్శించిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత..

తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-



తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ హుస్సేన్ ను తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. సోమవారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన హుస్సేన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయమైంది.ఈ విషయం తెలుసుకున్న ఆమె ఆయనను పరామర్శించి,ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆమె పేరుపేరునా పలకరించారు.అక్కడకు వచ్చిన మహిళలతో కొద్దిసేపు ముచ్చటించి ఏం చేస్తారని అడిగి తెలుసుకున్నారు.హుస్సేన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట తెలంగాణ ఉద్యమ నాయకులు తొండపు రవికుమార్,వినయ్ కుమార్, సురేష్ బాబు,రవి,జంపాలా కృష్ణ, సైదులు,రఫీ,జానీపాషా పాల్గొన్నారు.

# మిర్చి తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు...

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

పాలేరు డివిజన్ పరిధిలో కూసుమంచి మండలంలో రవిచేట్టు తండా మరియు గంగబండ తండా తిరుమలాయపాలెం మండలం లోని తాళ్లచెరువు మరియు బీరోలు గ్రామాల మిర్చి రైతుల తోట లను మిరపలోవేరు కుళ్ళు మరియు కొమ్మ కుళ్ళు తో దెబ్బ తిన్న తోటలను కృషి విజ్ఞాన కేంద్రం, వైరా నుండి శాస్త్రవేత్తలు పరిశీలించి తగు



నివారణ చర్యలు రైతులకు ఈ విధంగా సూచించారు.ప్రస్తుతం మిరప నాశించే చీడ పీడలలో ప్రధానమైనవి ఎండు తెగులు మరియు నల్ల తామర పురుగు. ఎండు తెగులు లక్షణాలు తెగులు సోకిన మొక్క పై భాగంలోని ఆకులు లేత పసుపు రంగుకి మారి ఎండిపోతాయి. తర్వాత చెట్టు మొత్తం ఎండిపోతుంది. ఎండిన మొక్కలను పీకి కాండము మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు నిలువు చారలు కాండం మొదలు భాగంలోనూ, వేర్లలోనూ కనిపిస్తాయి. నివారణకు 3గ్రా కాపర్ ఆక్సీ క్లోరైడ్ , కాపర్ హైడ్రాక్సైడ్ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్క మొదళ్లలో పోయాలి. రెండు కేజీల ట్రైకోడెర్మా విరిడి ని 90 కిలోల పశువుల ఎరువు మరియు 10 కిలోల వేప పిండి తో కలిపి నీరు చల్లి గోనె సంచులతో కప్పాలి. 15 రోజుల తర్వాత తెల్లని, ఆకుపచ్చ శిలీంద్రం పెరుగుదల కనిపించగానే మిరప మొక్కల సాళ్లలో చల్లాలి.తామర పురుగులు యొక్క పిల్ల మరియు తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో, పూలల్లో, కాయలపై ఆశించి రసాన్ని పీలుస్తాయి. దీనివల్ల పూలు వాడిపోయి, కాయ అభివృద్ధి చెందదు. కాయలపై ఆశించి రసాన్ని పీల్చడం కారణంగా కాయలు పొట్టిగా తయారవుతాయి మరియు వంకర్లు తిరుగుతాయి. నివారణకు నీలిరంగు జిగురు అట్టలను 25-35 / ఎకరానికి చొప్పున ఏర్పాటు చేసుకోవాలి. జీవ నియంత్రకాలైన బవేరియా బాసియానా 5 మి లీ లేదా లెకాని సేలియం లెకాని లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.రసాయనక పురుగు మందులైన ఫిప్రోనిల్ 5% ఎస్ సి 2 మి లీ, ఇమిడా క్లోప్రిడ్ 17.80 % ఎస్ ఎల్ 0.3 మి లీ లేదా స్పైనోసాడ్ 45% ఎస్ సి 0.3 గ్రాములు, స్పైరో టెట్రా మ్యాట్ 15.31% డబ్ల్యు/డబ్ల్యు ఓ డి 0.8 గ్రా, ఇమామెక్టిన్ బెంజోయేట్ 1.50%o ఫిప్రోనిల్ 03.50% ఎస్. సి 1 మి లీ, టోల్ఫెన్ పైరాయిడ్ 15% ఈ సి 2 మి లీ, హెగ్సీ తయాజాక్స్ 3.5%బి డైపెన్థియూరాన్ 42% డబ్ల్యు డి జి 1.3 గా లీటర్ నీటికి కలుపుకొని వారం రోజుల వ్యవధిలో పిచికారి చేయాలని రైతులకు శాస్త్రవేత్తలు సూచించారు...ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచరిత దేవి,ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా. వి. చైతన్య ఉద్యాన శాస్త్రవేత్త, డా . టి. పావని, కీటక శాస్త్రవేత్త, ఫణి శ్రీ, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త, విజ్ఞాన కేంద్రం ,వైరా మరియు పాలేరు ఉద్యాన అధికారి పి. అపర్ణ, కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామదుగు వాణి మరియు రైతులు కోటేశ్వరరావు, నాగేశ్వరావు, మంగిత్యా మరియు కృష్ణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై పరిష్కారం

–ముఖ్య అతిథిగా విద్యుత్ కంజుమర్ ఫోరం చైర్మన్ యన్ వీ వేణుగోపాలచారి

కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ 17 :



కంజుమర్ ఫోరం లోకల్ విద్యుత్తు లోకల్ కోర్టు బుధవారం పెనుబల్లి సబ్‌స్టేషన్ పెద్దకొరుకొండి సబ్‌స్టేషన్ నందు నిర్వహించ బడునని పెద్దకొరుకొండి సబ్ స్టేషన్ విద్యుత్తు అధికారి తెలిపారు అందులో భాగంగా ఈ సబ్‌స్టేషన్ పరిధిలో గల విద్యుత్తు వినియోగదారులు విద్యుత్తు సమస్యలు అయినటువంటి బిల్లులలో మార్పులు వోల్టేజ్ హెచ్చుతగ్గులు ఇంకా ఏమైనా విద్యుత్తు సమస్యలు ఉంటే కంజుమర్ ఫోరం చైర్మన్ ఎన్వి వేణుగోపాలచారి కి సమాచారం అందజేయగలరని ఆయన తెలిపారు అనంతరం విద్యుత్తుకు సంబంధించిన ఎటువంటి సమస్యనైనా పరిష్కరించబడును అని ఆయన అన్నారు.

# సమస్యలు ఎదురొడ్డి లక్ష్యాల్ని చేరుకోవాలి

## – జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
సమస్యలు ఎదురైనా ఎదుళ్ళెడ్డి నిలబడి చదువులు పూర్తి చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత అన్నారు. పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ని సోమవారం ఆమె సందర్శించారు. అనేక సమస్యలతో హాస్టల్ బాలికల ఇబ్బంది పడుత ున్నారన్న వార్త పత్రికలు కథనాలను చూసి హాస్టల్ పరిశీలనకు రావడం జరిగిందని ప్రస్తుత హాస్టల్ సమ స్యలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. వంటగదిలను ఆహార పదార్థాలను పరిశీలించారు. హాస్టల్ గదులలోని స్లాబుల ఊడి పడుతున్న పెచ్చులను పరిశీలించారు. ఇంకా



సమస్యలు ఏమైనా ఉన్నాయని బాలికలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా శ్రద్ధగా చదువుకుని లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తమ పిల్లలు హాస్టల్లో ఉండి చదువుకుని మంచి భవిష్యత్తుతో ఇంటికి తిరిగి వస్తారని ప్రతి ఒక్క తల్లిదండ్రులు కోరుకుంటారని ఆ దిశగా సమస్యలను ఎదుర్కొని పూర్తి శ్రద్ధతో చదువులు పూర్తి చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె తెలియ జేశారు. హాస్టల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అసలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ కవిత హామీ ఇచ్చారు. ఈ సందం ర్భంగా హాస్టల్ బాలికలు ఆమెకు సమస్యలు వివరించి కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనన మరణ ధ్రువీకరణ పత్రాల ఆలస్యంపై సబ్ కలెక్టర్కు సిపిఐ పార్టీ నాయకులు వినతి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ నవంబర్ 17 :**
మున్సిపాలిటీలో ధ్రువీకరణ పత్రాలు కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు. నూతన మున్సిపాలిటీ కల్లూరులో జనన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతుండడంతో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు 2025 మే 28న నూతన మున్సిపాలిటీగా కల్లూరు ఏర్పడింది దానికన్నా ముందు మున్సిపాలిటీ పరిధిలో జననాలు మరణాలు మున్సిపాలిటీ పరిధిలో జరిగినటువంటి సమాచారం మేజర్ గ్రామపంచాయతీ సమాచారం మున్సిపాలిటీలో అప్డేట్ కానందున లబ్ధిదారులు ఇబ్బందులు పడుతుండటంతో సోమవారం కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డి ఏ ఓ కరుణశ్రీ కి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వెంటనే స్పందించి తగు చర్యలు నిమిత్తం తగు సమాచారం పూర్తిస్థాయిలో అందించాలని మున్సిపాలిటీ కమిషనర్ కు తెలియపరిచారు. గత ఆరు నెలలుగా సుమారుగా 200 ధ్రువీకరణ పత్రములు కోసం బాధితులు ఎదురుచూస్తున్నారని అత్యవసర సమయంగా ఉన్న విద్యార్థులు పరీక్షల



సమయంలో ఉన్న వారు అత్యవసరంగా ఇబ్బందులు పడుతున్నారని ధ్రువీకరణ పత్రములు వెంటనే అందించి ఆదుకోవాలని ప్రజలు డివిజనల్ పరిపాలన అధికారి కరుణ శ్రీ ని సంబంధిత వ్యక్తులు కోట పుల్లారావు సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావులు తోపాటు మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

# రేవంత్ రెడ్డి పై కేటీఆర్ అహంకార పూరిత వ్యాఖ్యలు సరైనవి కావు లింగాల రవికుమార్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు వివిధ సభలు మరియు టీవీ చానల్స్ లో అహంకార పూరితంగా మాట్లాడటం సరైనది కాదని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు తెలంగాణ బహుజన ఉద్యమ నేత లింగాల రవికుమార్ అన్నారు రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యల పట్ల తెలంగాణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని రవికుమార్ తెలిపారు రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా పార్లమెంట్ సభ్యుడిగా ప్రజాక్షేత్రంలో ఎన్నికై నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం నియంత్రత్వ విధానాలపై తన జీవితాన్ని పణంగా పెట్టి ప్రజల తరపున ధైర్యంగా పోరాడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర వహించి నేడు ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలకు కృషి చేస్తున్నారని రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కవులు కళాకారులు ఉద్యోగులు మీడియా అన్ని వర్గాల వారికి ప్రజా సమస్యలపై పోరాడే స్వేచ్ఛనిస్తూ ప్రజా పాలన చేస్తున్నారని లింగాల పేర్కొన్నారు రాష్ట్రమంత్రిగా పనిచేసి పలుమార్లు శాసనసభ్యులుగా ఎన్నికైన కేటీఆర్



భవిష్యత్తులో ప్రజలకు చేరువ కావాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై విధానాల పరంగా మాట్లాడి తన హుందా తనాన్ని కాపాడుకోవాలని లింగాల రవికుమార్ హితవు పలికారు.

# నీలాద్రీశ్వరుని దర్శించిన ఖమ్మం జిల్లా జడ్జ్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలం నీలాద్రి నందలి శ్రీ నీలాద్రీశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీక మాసం నాలుగవ సోమవారం సోమవారం పురస్కరించుకుని ఉదయానే భక్తులు కోనేటి స్నానమాచరించి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొ న్నారు. అభిషేకములు 4 గంటల నుండి ప్రారంభించి అమాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు. సోమవారం ఖమ్మం జిల్లా జడ్జి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొనీ స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# బిజెపిలో చేరిన 20 కుటుంబాలు

## పార్టీ కండవా కప్పిన జిల్లా అధ్యక్షులు నెల్లూరి

**వైరా సూర్య ఆర్ సి :-**
వైరా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల నుంచి 20 కుటుంబాలు భారతీయ జనతా పార్టీలో చేరారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నూతనంగా పార్టీలో చేరిన వారికి కాషాయ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారు అశోక్, చెన్న ఎల్లారావు, వేముల రామ్ చరణ్, బత్తుల నాగరాజు, పెద్ది గోపి, వడ్లమూడి సుజేష్ లక్ష్మణ్, తమ్మిశెట్టి దుర్గారావు తదితరులు పార్టీలో సభ్యత్వం పొందారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ... బిజెపి చేపడుతున్న ప్రజా పాలన, అభివృద్ధి విధానాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. వైరా నియోజకవర్గం అభివృద్ధికి బిజెపి మాత్రమే కట్టుబడి పనిచేస్తుందనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు బండారు నరేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# స్వామియే శరణం అయ్యప్పా

## –అంగరంగ వైభవంగా ఇరుముడి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలం లోని అమ్మగూడెం గ్రామంలో అయ్యప్ప మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. 41 రోజల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీక్ష మండలం ను పూర్తి చేసుకుని ఇరుముడి కట్టుకుని శబరిమల బయలుదేరారు. ఈ సందర్భంగా అయ్యప్ప భజనలు నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ భక్తులు స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణఘోష ను వినిపించారు. శబరిమల బయలుదేరిన భక్తులకు అవసరమైన ఖర్చులకు గ్రామానికి చెందిన అడపాల రామారావు – సుమతి దంపతులు రూ. 10 వేల ను అందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి తాటికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 18 నవంబర్ 2025

# ఆక్రమణల కూల్చివేత

-భారీగా మోహరించిన బలగాలు
-నివాసం కోల్పోయిన 210 పేద కుటుంబాలు
-పేదల ఆర్తనాదాలు మధ్య జేసిబితో కూల్చివేత





**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మింపబడిన పేదల 210 గృహాలను రెవిన్యూ అధికారులు కూల్చివేశారు. ఈ ఆక్రమిత ప్రదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సీపీఐ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. పాల్వంచ డీఎస్పీ పర్యవేక్షణలో భారీగా పోలీసు బలగాలు మోహరించి జేసీబీలతో అధికారులు కూల్చివేశారు. అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు అధికారులతో కొంత వాగ్వాదానికి దిగినప్పటికి కూల్చివేతలు మాత్రం యధావిధిగా జరిగాయి. యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తున్న క్రమంలో ఈ ప్రదేశంలో అధికారులు 20ఎకరముల భూమిని కేటాయించిన నేపద్యంలో కూల్చివేతలు జరిగాయి. అక్టోబర్ 16వ తారీఖున అక్కడ నివాసం ఉంటున్న వారికి అధికారులు స్వచ్ఛందంగా ఖాళీ



8లో

మణుగూరు మున్సిపాలిటీలో మాయ...

# అంతా మాయ

-వాహనాల బ్యాటరీలు ఏమైనట్లు
-వెలుగు చూస్తున్న వాహనాలు,యంత్రాల గోల్ మాల్







**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** మణుగూరు మున్సిపాలిటీలో మరమ్మత్తుల పేరుతో మూలనపడ్డ వాహనాలకు ఉండాల్సిన బ్యాటరీలు

8లో

దళారులను ఆశ్రయించి

# రైతుల నష్టపోవద్దు

-కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి
-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
-సోములుగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

8లో





ప్రజాస్వామ్యాన్ని

# అణగదొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

-జుజ్జురి వెంకన్న బాబు తీవ్ర విమర్శ



**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -** అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని కెమిలాయిడ్స్ అతిథి గృహం సమీపంలో గత రెండు, మూడు ఏండ్లుగా పేద కుటుంబాలు తమ జీవితాన్ని గడుపుతున్న ప్రదేశంలో సోమవారం ప్రభుత్వ దాడితో కలకలం రేపింది. తెల్లవారుఝామున నిద్రలేచేలోపే, హెచ్చరిక లేకుండా రెవెన్యూ అధికారులు, పోలీసులు సంయుక్తంగా పాకలు, రేకుల షెడ్‌లు, చిన్న చిన్న గుడిసెలను కూల్చివేయడం స్థానికంగా ఆగ్రహాన్ని రగిలించింది. రోజువారీ కూలి, చిరు వ్యాపారాలతో కుటుంబాలను చూసుకుంటున్న నిరుపేదలు ఒక్కసారిగా వీధి మీద నిలబడే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిందని ప్రజలు మండి పడుతున్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలపై దాడుల పర్వం - జుజ్జురి వెంకన్న బాబు**

అశ్వారావుపేట లో పేద ప్రజలపై జరిగిన

8లో

# ఏసీబీ వలలో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు,



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక రేషన్ షాప్ డీలర్ వద్దనుండి రూ.30 వేలు అవినీతికి పాల్పడడంతో ఇల్లందు సివిల్ సప్లై డిటి మహమ్మద్ యాకూబ్ పాషా, ఆపరేటర్ విజయ్ తో పాటు రేషన్ డీలర్స్ సంఘం అధ్యక్షులు శబరిస్ ను సోమవారం అవినీతి నిరోధక డిఎస్పి వై రమేష్ పట్టుకున్నారు. డి.ఎస్.పి చెప్పిన వివరాల ప్రకారం...పట్టణంలోని ఓ రేషన్ షాపులో తనిఖీకి వెళ్ళిన డిటి యాకూబ్ పాషా, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్ లు స్టాక్ తక్కువగా ఉండడంతో కేస్ మాఫ్ చేయడం కోసం రూ.30 వేలు లంచం ఇవ్వాల్సిందిగా

8లో

సూర్య
మంగళవారం 18 నవంబర్ 2025

# ఆక్రమణల కూల్చివేత









మొదటిపేజీ తరువాయి

చెయ్యాలని నోటీసులు అందచేశారు. ఖాళీ చేయకపోవటంతో అధికారులు కూల్చివేశారు. అప్పులు తెచ్చి గృహా లను ఏర్పాటు చేసుకున్నామని తామంతా సాదా సీదాగా పనులు చేసుకొని బ్రతికేవారిమని ఇళ్ళు కోల్పోయి అప్పులు పెరిగిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వారి గోడు వెళ్ళబుచ్చారు స్థానిక శాసన సభ్యులు జారే ఆదినా రాయణ తమకు న్యాయం చేయాలని,ఈ విషయమై ఎమ్మెల్యే స్పందించి తమకు న్యాయం చేయాలని ఈ సంఘటనపై తమకు ఇళ్ళు ఇచ్చే ఏర్పాటు చేయాల్సిందేనని పలువురు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**-సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ**

అశ్వారావుపేట పట్టణ కేంద్రంలో దారుణమైన ఘటన జరిగిందని దీనిని అమానుషమైన సంఘటనగా పరిగణలోనికి తీసుకోవాలని నిరుపేదలను నివసిస్తున్న 210లో ఎటువంటి సమాచారం లేకుండా పారా మిలటరీ బలగాలు రెవిన్యూ పోలీస్ తో పాటు అశ్వరావుపేట మాఫియా ప్రైవేట్ వ్యక్తులు 20 మందితో పైశాచిక ఆనందం పొందడానికి ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. సుమారు పది సంవత్సరాల నుంచి ఇక్కడ పేద ప్రజల గృహాలు నిర్మించుకోవటానికి కృషి చేస్తున్నామని, ఎటువంటి మౌలిక సదు పాయాలు లేకుండా రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో ఉన్న పేదలు గృహాలు నిర్మించుకున్నారని, యంగ్ ఇండియా స్కూల్ కి 17 1/2 ఎకరాలు ఉన్న ఇంకా మిగిలిన స్థల సేకరణ జరగాలని, తాము కోరామని, పేదలందరికీ జిల్లా కలెక్టర్ దగ్గర రిఫరెన్స్ కూడా తీసుకువెళ్లాం. యంగ్ఇండియా స్కూల్ కి కావాల్సిన స్థలం ఉద్యానవనంలో ఉన్న చిత్తశుద్ధి లేకుండా ప్రత్యన్మయ మార్గం చూపించకుండా దౌర్జన్యం అధికార అహం కారంతో మీ మీదైనా చేయగలమని పేదలపై ఉప్పెనల విరుచుకు పడ్డారు. 100 ఎకరాల ప్రభుత్వ భూమి ఇక్కడున్న భూస్వామ్యులు ఆక్రమించారు వాటిపై చర్యలు శూన్యం. రాష్ట్రంలో 50వేల మంది పేదలు ప్రభుత్వ భూములలో గృహాలలో ఉంటున్నారు. అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఈ విషయాన్ని ప్రస్తావించగా ప్రభుత్వ స్థలంలో పేదలు ఉంటే వారికి పట్టాలిస్తామని అసెంబ్లీలో ఇచ్చిన మాట అశ్వరావుపేటలో నీటిముట్టయింది. ఈ సంఘటనకు స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**బట్టలు మార్చే సమయం కూడా ఇవ్వలేదు**

తాము అప్పులు చేసే గృహాలు నిర్మించుకొని ఇక్కడ బతుకుతున్నాం. తాము ముస్లిం మహిళలము బుర్కా వేసుకుంటాం. బట్టలు బయటకు తెచ్చుకుంటాం అన్న కానీ వినకుండా గృహాలను కూల్చేశారు. దౌర్జన్యంగా వారు కూల్చిన గృహాలు, రేకులు గుచ్చుకొని మాకు గాయాలయ్యాయి. ఇంత రాక్షసంగా పేదలపై విరుచుకుపడతారా అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నెలరోజుల ముందే నోటీసులు- తహసిల్దార్ సిహెచ్ వి రామకృష్ణ**

ప్రభుత్వ ల్యాండ్ లో గృహాలు నిర్మించుకున్నారు. ప్రభుత్వం యంగ్ ఇండియా స్కూలుకు ఆ ల్యాండ్ ను అలాట్మెంట్ చేసింది. ముందుగా నెలరోజుల ముందే నోటీసులు జారీ చేశాం స్వచ్ఛందంగా ఖాళీ చేయక పోవడంతో పోలీస్ శాఖ వారి సహాయంతో ఖాళీ చేయించాల్సి వచ్చింది.

## ఏసీబీ వలలో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు, రేషన్ షాప్ డీలర్

మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. అయితే పైకాన్ని రేషన్ షాప్ డీలర్స్ అధ్యక్షుడు శబరీష్ కు ఇవ్వాలని సూచించారు. చేసేది ఏమీ లేక ఆ డీలర్ ఏసీబీ అధికారులను సంప్రదించగా ఉద్యోగులు ఇవ్వమన్న చోట డబ్బు ఇవ్వమని ఆదేశించారు. వారి సూచనల మేరకు జగదాంబ సెంటర్లో శబరిస్ నడుపుతున్న సెల్ షాప్ వద్దకు వెళ్లి ఆ డీలర్ డబ్బు ఇస్తుండగా ఏసీబీ డి.ఎస్.పి రమేష్ తన బృందంతో వెళ్లి రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అనంతరం శబరిసను స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి తీసుకువెళ్లి విచారించగా డిటి యాకోబు పాషా, ఆపరేటర్ విజయ్ లు డీలర్ ఇచ్చిన ఆ డబ్బు తీసుకొని ఇవ్వాలని చెప్పినట్లు శబరి అధికారులకు వివరించారు.

**ఉద్యోగులు లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు తెలియజేయండి**

**-అవినీతి నిరోధక శాఖ డిఎస్పి వై. రమేష్**

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా సరే పనులు చేసేందుకు లంచం అడిగితే వెంటనే తెలియజేయాలని అవినీతి నిరోధక శాఖ డిఎస్పి వై రమేష్ తెలిపారు. అవినీతి అధికారు కబంధహస్తాల నుండి అమాయక ప్రజలను కాపాడేందుకే శాఖ ఉన్నదని, సమాచారం తెలియజేసిన వారి పేర్లను వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. నిర్భయంగా తమకు జరిగిన అన్యాయం గురించి టోల్ ఫ్రీ నెంబర్ 10 64 కు తెలియజేసినచో వారికి కొన్ని సూచనలు ఇచ్చి న్యాయం చేస్తామని అన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

అన్యాయంపై అశ్వారావుపేట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్న బాబు తీవ్రస్థాయిలో స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందంటే పేదల ఇళ్లను కూల్చడానికేనా? ప్రజలకు ఇవ్వడానికి భూమి కనిపించదు కూల్చడానికి మాత్రం తెల్లవారుఝామునే దొరకుతుంది ఇది పాలన కాదు ప్రజలను భయపెట్టే దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. పేదలపై జరిగే దాడులను చూస్తూ బిఆర్ఎస్ పార్టీ మౌనం వహించదని ఆయన స్పష్టం చేశారు.

**-పేదలకు ప్రత్యామ్నాయం ఇవ్వకుండా ఇళ్లను కూల్చడం దారుణం**

మూడు సంవత్సరాలుగా జీవిస్తున్న పేదలకు ఒక మాట చెప్పకుండా ఇళ్లు కూల్చడం మానవత్వం కోల్పోయిన చర్య అని వెంకన్న బాబు అన్నారు. ఈ కుటుంబాలు దొంగలు కాదు ఆక్రమణదారులు కాదు. రోజుకూలి కోసం పడే వారు. వీళ్లను ఇలా రోడ్డు మీదికి నెట్టేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ సమస్యను పరిష్కరించింది? అని ప్రశ్నించారు.ఈ అన్యాయం వెంటనే సరిదిద్దుతూ, పేదలందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, ఇల్లు నిర్మాణం తక్షణమే మంజూరు చేయాలి అని జుజ్జూరి వెంకన్న బాబు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల పక్షాన తెలంగాణ రాష్ట్ర సమితి ఎప్పుడూ నిలబడింది నిలబడుతుంది. అవసరమైతే ఆందోళనలను కూడా చేపడతాం. పేదల ఇళ్లపై దాడి చేసిన ఏ ప్రభుత్వాన్నీ వదిలేది లేదు అని ఆయన హెచ్చరించారు.

**ప్రజల్లో భయం.. ఆగ్రహం పెరుగుతోంది**

ఈ ప్రాంతంలో కూల్చివేతల తర్వాత ప్రజల్లో భయం రాజ్యమేలుతోంది. చిన్న పిల్లలతో సహా కుటుంబాలు రోడ్డు మీద నిల్చోబడి తమ వస్తువులను తీసుకుని ఎక్కడికి వెళ్లాలో తెలియక వణికిపోతున్నారు.

## మణుగూరు మున్సిపాలిటీలో మాయ... అంతా మాయ



మొదటిపేజీ తరువాయి

మాయమయ్యాయి. ఒక్కసారి రిపేరు వస్తే అంతే సంగతులు. ఆ వాహనాన్ని మూలనపడేస్తారు. అలాంటి వాహనాలు మణుగూరు మున్సిపాలిటీలో పదుల సంఖ్యలో ఉన్నాయి. కొన్ని వాహనాలు టైర్లు పంచర్ అయినా కూడా వాటిని తిరిగి మరమ్మత్తులు చేసే సమయం లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. చిన్న చిన్న మరమ్మత్తులు చేస్తే పనిచేసే వాహనాలను నిర్లక్ష్యంగా వదిలేసి తుప్పుపట్టి ఎందుకూ పనికిరాకుండా స్క్రాప్ దశకు చేరుతున్నాయి. చిన్న రిపేర్లు చేయకుండా వదిలివేసే బ్యాటరీలు, కొన్ని విలువైన పార్టులు కూడా ఎలా మాయమౌతున్నట్లో మరి. మున్సిపల్ కార్యాలయం చుట్టూ ప్రహరీగోడ గేట్లు అన్నీ పకడ్బందీగానే ఉన్నప్పటికీ వాహనాల బ్యాటరీలు మాత్రం మాయమయ్యాయి. అసలు మణుగూరు మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఎన్ని రిక్షాలు, ఎన్ని ఆటోలు,ఎన్ని ట్రాక్టర్లు,ఎన్ని యంత్రాలు ఎన్నెన్ని కొన్నారనే కోణంలో ఉన్నతాధికారులు ఒక్కసారి విచారణ చేస్తే ఇంకా కొత్త విషయాలు కూడా వచ్చే అవకాశం లేకపోలేదు.

**-నేను వచ్చాక..కొనుగోలు చేయలేదు- మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు**

మణుగూరు మున్సిపల్ కమిషనర్ గా వచ్చినప్పటినుండి ఇప్పటివరకు ఎటువంటి వాహనాలను కొనుగోలు చేయలేదు.అలాగే స్క్రాప్ రూపంలో ఏ వాహనాలను కూడా వేలం వేయలేదు.

## దళారులను ఆశ్రయించి రైతుల నష్టపోవద్దు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -**

ఆరు కాలం కష్టపడి పండించిన పంటను త్వరగా అమ్ముకోవడానికి దళారులను ఆశ్రయించి రైతులు నష్టపోవద్దని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సూచించారు. మండల పరిధిలోని సోములుగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జాగురుతోందని, తక్షణమే ప్రతిపాదిత గ్రామాల్లో కేంద్రాలను సత్వరమే ఏర్పాటు చేయాలని, కేంద్రాల సంఖ్యను పెంచడం ద్వారా రైతులకు రవాణా ఖర్చులు ఆదా అవుతాయన్నారు. కేంద్రంపై అధికారులు, సొసైటీ భాద్యులు నిత్యం పర్యవేక్షించాలని, రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించి ప్రభుత్వ మద్దతు ధరతోపాటు బోనసును పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. కేంద్రాల రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా మిల్లర్లు కొనుగోలు చేయాలనీ, గొనె సంచుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సొసైటీ ఉపాధ్యక్షుడు కంపెల్లి కనకేష్, డైరెక్టర్లు, తహసిల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్, డిటి, ఎంపీఓ, కాంగ్రెస్ నాయకులు ఎరంశెట్టి ముత్తయ్య, సీపీఐ నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు, రంజిత్, మాజీ ఎంపీటీసీ మోహన్ రావు, మాజీ సర్పంచ్ భూక్య విజయ్, కాంగ్రెస్ నాయకులు పడిపల్లి దుర్గా మహేష్, పంచాయతీరాజ్ ఏ ఈ, మిషన్ భగీరథ ఏ ఈ, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, ఆర్ ఐ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రకాశిస్తున్న నేటి జర్నలిజం

**ఇల్లందు సూర్య ఆర్ సి (మేజర్ న్యూస్)–**




ప్రజాస్వామ్యం లో అత్యంత ప్రాధాన్యత ను సంతరించుకున్న మీడియా రంగం నేడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రకాశిస్తూ విశేష అభివృద్ధి సాధించిందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్. వి. సూర్యనారాయణ, స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థ అధిపతి సంతోష్ కుమార్ తివారి పేర్కొన్నారు. జాతీయ జర్నలిజం దినోత్సవం సందర్భంగా నేటి జర్నలిజం అనే అంశం పై నిర్వహించిన చర్చాగోష్టి లో వారు మాట్లాడారు. ప్రస్తుతం అన్ని హంగులతో జర్నలిజం ఒక మహా వృక్షంగా విలసిల్లుతోందని హర్షం వ్యక్తం చేశారు. పత్రికా రంగం లో గణనీయమైన మార్పులు వచ్చాయని జర్నలిజం విశేషం గా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. మూడు దశాబ్దాల క్రితం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని రోజుల్లో పత్రికాకార్యాలలో ప్రెస్ వర్కర్లు ఎంతో కష్టపడి అక్షరాలను ఏర్చి పేర్చి కూర్చి పత్రికలను ముద్రించే వారని అన్నారు. అప్పట్లో జర్నలిస్టులు ఎంతో వ్యయప్రయాసలతో వార్తలు సేకరించేవారని, పత్రికా ప్రచురణ కేంద్రాలకు వాటిని పంపటానికి పోస్ట్ఆఫీస్ ప్రధాన ఆధారం గా ఉండేదని అన్నారు. ప్రింటింగ్ టెక్నాలజీ లో స్టేట్ ఆఫ్ ఆర్ట్ పరిజ్ఞానం అమలులోకి వచ్చిన తరువాత కంప్యూటర్, స్కానర్ల తో ఎప్పటికప్పుడు వార్తలు, ఫోటోలు పంపటం జరుగుతుందన్నారు. పత్రికారంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరూ స్వాగతిస్తున్నారని, ప్రింట్ మీడియా తో పాటు ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే ప్రజలు వార్తపత్రికలను విశేషం గా ఆదరించారని సమాజం లో జర్నలిస్టుకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని అన్నారు. ఎంతోమంది జర్నలిస్టు వృత్తి లో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తిస్తూ జర్నలిజాన్ని సుసంపన్నం చేసారని ఆయన ప్రశంసించారు. సామాజిక అవసరాలకు అనుగుణంగా జర్నలిజం ఎంతగానో పురోభివృద్ధి సాధించిందని, ప్రపంచంలో ఏ మూల ఏం జరిగినా క్షణాల్లో కుగ్రామాలకు సైతం తెలిసి పోతుందని ప్రజాస్వామ్యనాల్గవ ధ్వజస్తంభం గా భాసిల్లుచున్న ఈ రంగం భవిష్యత్ లో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలాష వ్యక్తం చేశారు. సంస్థ కరెస్పాండంట్ జివి. నర్సయ్య మాట్లాడుతూ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అమల్లోకి వచ్చిన రోజు జాతీయ పాత్రికేయ దినోత్సవం గా జరుపుకుంటామని , ఎందరో మహనీయులు భారత జర్నలిజం రంగాన్ని సుసంపన్నం చేసి ప్రపంచంపటం లో నిలిపారని. కృషి , దీక్ష , దక్షత , రాజ్యాంగ స్ఫూర్తి తో పాత్రికేయులు తమ విధులకు సంపూర్ణ న్యాయం చేస్తూ విధులు నిర్వహించడం అత్యంత ప్రశంసనీయమని కొనియాడారు .

# సీసీఐ ద్వారా ప్రభుత్వం పత్తి కొనుగోలు చేయాలి

**–ట్రేడర్స్ తేమ పేరుతొ రైతులను దోచుకుంటున్నారు**

**–వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**–సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్**

**జూలూరుపాడు,సూర్య మేజర్(న్యూస్) –**



జూలూరుపాడు వ్యవసాయ ఉప మార్కెట్ లొ ప్రభుత్వం పత్తి కొనుగోలు సీసీఐ ద్వారా చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు.సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉప మార్కెట్ లొ రైతుల శ్రమను ట్రేడర్స్ తేమ పేరుతొ దోచుకుంటున్నారని ఆరోపించారు.మార్కెట్ లొ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని సీసీఐ అధికారులు అరికట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వం (మోష్చరైజ్)తేమ శాతంతో సంబంధం లేకుండా, కోతలు విధించకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకె పత్తి కొనుగోలు చేయాలి డిమాండ్ చేసారు.వర్షాలకు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రకృతి విపత్తులను అధిగమించి రైతు కొంత పత్తి పంటను పండించి విక్రాయించడానికి మార్కెట్ కు వస్తే ట్రేడర్స్ తేమ శాతం పేరుతో కోతలు విధించి ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరకు షరత్తులు విధించకుండా సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని మచ్చ డిమాండ్ చేసారు.అధిక వర్షాలకు రైతాంగం తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం రైతులని ఆదుకోవాలని,వివిధ పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని మచ్చ వెంకటేశ్వర్లు కోరారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్,సిపిఎం పార్టీ జూలూరుపాడు మండల కార్యదర్శి యాసా నరేష్, పార్టీ మండల కమిటీ సభ్యులు గడిదేసి కనకరత్నం, ధారావత్ రమేష్, గార్లపాటి వెంకటి,తాటి పద్మ,ఉడల వెంకటేశ్వర్లు,పార్టీ శాఖ కార్యదర్శిలు బొల్లి లక్ష్మయ్య, తోలం సరస్వతి, బానోత్ రూప, బోడ అబిమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# కులగణన ఎన్యూమ రేటర్లకు తక్షణమే పారితోషికం చెల్లించాలి

**–టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు**

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



కులగణన ఎన్యూమ రేటర్లకు, సూపర్వైజర్లకు తక్షణమే పారితోషకం చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం మండల పరిధిలో గల ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ముత్తాపురంలో జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ కులగణన సర్వే నిర్వహించిన ఎన్యూమ రేటర్లకు సూపర్ వైజర్లకు నేటి వరకు అందని రేమ్యూన రేషన్ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులగణన కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడానికి సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బంది ఎంతో శ్రమిస్తూ సమయాన్ని కేటాయించి తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు. అయితే ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి ఇవ్వవలసిన రేమ్యూన రేషన్ ఇప్పటికీ విడుదల కాకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందన్నారు. కుల గణన విధులలో పాల్గొనడం వల్ల సిబ్బంది తమ వ్యక్తిగత సమయాన్ని,తరగతి పాఠ్యప్రణాళికను అదనపు పనులను పక్కనపెట్టి ప్రభుత్వ ఆదేశాలు నిబద్ధతతో అమలు చేశారు. అయినప్పటికీ ఈ శ్రమకు సంబంధించిన పారితోషికం ఆలస్యమవ్వడం ఆర్థిక భారం మానసిక ఒత్తిడిని కలిగిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రేమ్యూన రేషన్ విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొమరం లాలయ్య, కల్తీ లక్ష్మి, నారాయణ, కుంజ. రామయ్య, బి రవి, చిన్న, శ్రీను, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**



మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ంలో సోమవారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని ఇరుముడిలో నెయ్యి పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ క్రమంలోనే మండలంలోని గండుగులపల్లి లో జరుగుతున్న ఇరుముడి పూజా మహోత్సవంలో కూడా పాల్గొని స్వాములతో భిక్ష కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం గురుస్వాముల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారెను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరరావు, ఎర్రగోర్ల రాధాకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు.

# ఇరుముడితో శబరి కీ బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ మణికంఠ గురు పీఠం లో 41 రోజు దీక్ష చేసిన అయ్యప్ప స్వాములు సోమవారం ఇరుముడితో శబరికి బయలుదేరారు. పీఠం వ్యవస్థాపక గురుస్వామి దోసపాటి రాంబాబు స్వామి ఆధ్వర్యంలో 18 మంది స్వాములకు సాయి శర్మ స్వామి ఇరుముడి కట్టడంతో స్వామి దర్శనానికి బయలుదేరారు. శివాలయ ప్రాంగణంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం స్వాముల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కోలాహలంతో నిండి అయ్యప్ప స్వామి శరణం మంటూ శరణ ఘోషతో మార్మోగింది..

# మండలానికి మరో రెండు విద్యుత్ సబ్ స్టేషన్‌లు మంజూరు..

**–ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..**

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –**



ఎన్నికలలో ఇచ్చిన హామీల లో భాగం గా మండలానికి 33/11 కెవి సబ్ స్టేషన్ లు మండలంలోని జగ్గారం, మల్లారం గ్రామాలకు రూ 5కోట్ల 27 లక్షలతో మంజూరు చేయించినట్లు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ సోమవారం తెలిపారు. గండగు లపల్లి లోని ఆయన క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ప్రజల ఎదుర్కొనే విద్యుత్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని సబ్ స్టేషన్ లు మంజూరు చేయించడం జరిగిందని ఈ క్రమంలోనే సబ్ స్టేషన్ లు నిర్మాణం జరిగిన అనంతరం ఆయా ప్రాంతాల ప్రజలకు రైతులకు విద్యుత్ సమస్యలు ఉండవని తెలిపారు.ఈ దిశలోనే నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరాను ప్రజలకు అందించే క్రమంలో మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కు మండల ప్రజలు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, మడకం రాజేష్, మైనారిటీ నాయకులు జానీ లు పాల్గొన్నారు.

# విద్యుత్ సేవలకు అంతరాయం

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డు విస్తరణ పనులలో భాగంగా కొత్త కరెంటు టవర్స్ పై 33కేవీ. 11కేవీ, ఎల్టీ వైర్స్ మరియు పాత పోల్స్ తీసివేసి కొత్త పోల్స్ వేయడం జరుగుతుంది. కావున దీనిలో భాగంగా ఈనెల 18 నుండి 22 వరకు వినాయకపురం రోడ్ (పోలీస్ స్టేషన్ నుండి పెద్ద రైస్ మిల్), ఓల్డ్ ఆంధ్రాబ్యాంక్ వీధి, దండబత్తుల బజార్, గాంధీ బొమ్మ సెంటర్, ముస్లిం బజార్, చిన్నంశెట్టి బజార్, తూర్పు బజార్, వడ్డెర బజార్, అంబేద్కర్ నగర్, గౌడ బజార్, తిరుమల నగర్, శివయ్య గారి బజార్, గుర్రాల చెరువు రోడ్ బజార్ కు ఉదయం 9గం నుండి మధ్యాహ్నం 1గం వరకు విద్యుత్ అంతరాయం కలుగునని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

# నేటి నుండి కిన్నెరసానిలో ఐటిడిఏ జోనల్ స్థాయి గిరిజన క్రీడలు

## –క్రీడా మైదానాన్ని పరిశీలించిన ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా క్రీడా అధికారి





పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశానుసారంగా ఈనెల 18,19 తేదీలలో ప్రభుత్వ ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో భద్రాచలం ఐటిడిఏ జోన్ల స్థాయి లీగ్ పోటీలు, ఎంపికల గిరిజన క్రీడలు నిర్వహించనున్నారు. 18 తేదీన బాలికలకు, 19 తేదీన బాలురకు క్రీడా పోటీలు నిర్వహించబడును. ఈ సందర్భంగా క్రీడా పాఠశాల ప్రాంగణంలో అన్ని క్రీడలకు సంబంధించిన వాలీబాల్, కబడ్డీ,ఖో–ఖో,టెన్నికోయిట్, విలువిద్య మైదానం , 400 మీటర్ల పరుగు పందెం, బాల బాలికల కోసం వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో విలువిద్య, అథ్లెటిక్స్, చెస్ టెన్నికోయిట్,క్యారమ్స్ ఆట స్థలాలు సిద్ధం చేశారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 3, 4, 5 తేదీలలో వరంగల్ జిల్లా ఏటూరునాగారం ఐటిడిఏ పరిధిలో జరగనున్న రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి బొల్లి గోపాల్ రావు, ఏ.ఎస్.ఓ లు కొమరం వెంకట నారాయణ, సోయం నాగేశ్వరరావు,బండ రాంబాబు,ఐ/సి ప్రధానోపాధ్యాయులు బి.శంకర్, పిడిలు ఏ.శ్రీ నగేష్, ఎస్..బాలసుబ్రమణ్యం పి.రాంబాబు, ఐ.గోపాలరావు, బి. మోతీలాల్, బి.హరికృష్ణ, వి.ముత్తయ్య, వీరభద్రం,అంజి, కోచ్లు వాసు,ప్రసాద్ పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో సామూహిక సాయి సత్యవ్రతం

## –పూజల్లో పాల్గొన్న మహిళా భక్తులు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా సోమవారం సామూహిక సాయి సత్యవ్రతం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం నాల్గవ సోమవారం పురస్కరించుకొని మహిళా భక్తులు సామూహిక సాయి సత్యవ్రతంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మాదిరాజు శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో సామూహిక వ్రతం పాటించారు.

# అసమానతలు లేని విద్యావిధానం రావాలి

## –పాలకులు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు
## –మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య









మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)– ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 23వ మహాసభ సోమవారం మణుగూరులో నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు మహాసభల జయప్రదానికై భారీ ప్రదర్శన నిర్వహించారు. తొలుత పిడిఎస్ యు సీనియర్ నాయకులు బానోత్ నరేందర్ బిగి పిడికిలి జెండాను ఆవిష్కరించారు. దేశంలో అసమానతలు లేని విద్యావిధానం కోసం విద్యార్థులు పోరాడాలనీ, మణుగూరులోని బత్తుల వెంకటేశ్వరరావు నగర్ లో జరుగుతున్న పిడిఎస్ యు జిల్లా ప్రారంభ సభలో ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విద్యారంగంలో నూతన విద్యా విధానం పేరుతో మతతత్వ భావాల్ని చాపకింద నీరులా వ్యాప్తి చేస్తోందన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో భగత్ సింగ్, అంబేద్కర్, గాంధీజీ వంటి జాతీయ నాయకుల చరిత్రలను, శాస్త్రీయతను పెంపొందించే అంశాలు..డార్విన్ జీవ పరిణామ క్రమ సిద్ధాంతం తొలగిస్తున్నారన్నారు. మొఘలుల చరిత్రను పాఠ్యాంశాల్లోంచి తొలగించి చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. దేశ జాతీయ ఉద్యమానికి సంబంధంలేని సావర్కర్ హెగ్డే వార్ ల చరిత్రలను పాఠ్యపుస్తకాలలో పొందుపరుస్తున్నారన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ ఈ దేశానికి ప్రమాదకరమని, వారి భావజాలం మొత్తం దేశానికే అత్యంత ప్రమాదకరమైనదనీ అన్నారు. సంపన్న వర్గాలకు, అట్టడుగు వర్గాలకు ఒకే రకమైన విద్య అందాలని, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా అది సాధ్యపడుతుందని, ప్రైవేటు విద్యాసంస్థలతో అంతరాలు మరింత పెరిగిపోతాయని ఆయన అన్నారు. పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ 9 వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయనీ, సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు ఇవ్వాల్సిన కాస్మోటిక్ చార్జీలు, డైట్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. మహాసభ పలు అంశాలపై తీర్మానాలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలని, పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, మెస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ డిగ్రీ కళాశాలల్లో, యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, తగు బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రారంభ సభలో అరుణోదయ కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి, సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ , పూర్వ విద్యార్థి నాయకురాలు సంధ్య, పి డి ఎస్ యూ జిల్లా నాయకులు మునిగెల శివ ప్రశాంత్, వీరభద్రం ,భానోత్ నరేందర్, సాయి,తరుణ్,స్పందన, జార్జి, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం జిల్లా పోక్సో ప్రత్యేక కోర్టు ఒక కీలక తీర్పును వెలువరించింది. బాలికపై అత్యాచారం కేసులో నిందితుడైన సయ్యద్ లాలూ అలియాస్ లాల్ మియాకు జీవిత ఖైదుతో పాటు రూ.10వేలు జరిమానా విధిస్తూ, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (పోక్సో ప్రత్యేక జడ్జ్, అదనపు ఇంచార్జి) ఎస్.సరిత మంగళవారం తీర్పు ఇచ్చారు. చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన బాలికపై 2023 వ సంవత్సరం ఆగస్టు 6న సయ్యద్ లాలూ బాలిక పై అఘాయిత్యం చేసిన విషయం బయటపడిన తర్వాత, బాధితురాలి కుటుంబం ఫిర్యాదు మేరకు చంద్రుగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం.రవి కేసు నమోదు చేశారు. తదనంతరం విచారణ అధికారి అయిన కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారి షేక్ అబ్దుల్ రెహమాన్ దర్యాప్తు పూర్తి చేసి కోర్టుకు ఛార్జ్షీట్ సమర్పించారు. విచారణ సమయంలో కోర్టు మొత్తం 14 మంది సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసింది. ఇవన్నీ పరిశీలించిన కోర్టు నిందితుడి పై నేరం రుజువైందని తేల్చి, జీవిత ఖైదు శిక్షతో పాటు జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో ఒక సంవత్సరం సాధారణ కారాగార శిక్షను కూడా కోర్టు ఖరారు చేసింది. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి, కోర్టు నోడల్ అధికారి ఎస్సై డి. రాఘవయ్య, లైజన్ అధికారి ఎస్. వీరభద్రం, కోర్టు డ్యూటీ ఆఫీసర్ బి. లక్ష్మణ్ల సేవలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా ప్రశంసించారు.

# నేడే పి డి ఎస్ యు జిల్లా మహాసభలు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– పిడిఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలో నేడు పాల్వంచ (జంపాల నగర్ లో) జరగనున్నాయి. ఈ మహాసభలకు ఎమర్జెన్సీ కాలంలో అమరుడైన జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ నామకరణంతో ఈ మహాసభలు జరగనున్నాయి. ఈ మహాసభలు ఒక ప్రత్యేక పరిస్థితిలో జరగనున్నాయి. కేంద్రంలో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నూతన విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పు నూతన విద్యారంగం 20–20 చట్టం పేరుతో అనేక మార్పులు తీసుకొచ్చి ప్రభుత్వ ప్రైవేటు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుంది. ఈ మహాసభ సందర్భంగా పాల్వంచలో కూడలిలలో ప్రచారం నిర్వహిస్తూ విద్యారంగ సంస్థలలో హాస్టల్లలో ప్రచారం నిర్వహించింది. ఈ ప్రచారంలో పది నుంచి 15 మంది కార్యకర్తలు పాల్గొని పాటలు పాడుతూ ఆనంద కోల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఎస్ ఉపేందర్ రావు, కార్యదర్శి ప్రణయ్ కుమార్, కోశాధికారి గౌని నాగేశ్వరరావు, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, మాజీ పిడిఎస్ యు నాయకులు మంకెన వెంకటేశ్వర్లు, రూప్ సింగ్, ప్రస్తుత పిడిఎస్ యు నాయకులు సాగర్, జీవన్, సురేందర్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలెంట్ బాషా హైస్కూలులో బాలల దినోత్సవం

## -ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)-**

ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లోని ఎక్సలెంట్ బాషా హైస్కూలులో బాలల దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు నవంబర్ 11 నుండి 16 వరకు క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీల అనంతరం సోమవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ఎక్సలెంట్ విద్యా సంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ క్రీడల వలన శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు . విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని ,పోటీతత్వాన్ని, ఐక మత్యాన్ని పెంపొందించడం ఈ క్రీడల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ముఖ్య అతిదిగా హాజరైనా బయ్యారం సి. ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ వాడటం తగ్గించి చదువు పై దృష్టి పెట్టాలని కోరారు. అదే విధంగా విశిష్ట అతిదులుగా హాజరు అయిన ఎం.ఇ.ఓ నాగయ్య, బయ్యారం ఎస్.ఐ పి.సురేష్, కరకగూడెం ఎస్.ఐపివిఎన్ రావులు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని చదివి జీవితంలో భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆరు రోజుల పాటు సీనియర్,




జూనియర్ విభాగాలలో జరిగిన కబడ్డీ, డ్రాయింగ్,లెమన్ అండ్ స్పూన్ , పరుగు పందెం మొదలైన క్రీడలలో విజయం సాదించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. అదే విధంగా పాఠశాలలోని ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి అతిథుల చేత శాలువాలతో సత్కరి ంచి బహుమతులను అందజేశారు. ఈ వేడుకలలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల డైరెక్టర్స్ ఖాదర్ షరీఫ్, యాకుబ్ షరీఫ్, ఎం. వి నర్సా రెడ్డి, నరేంద్ర , సురేష్, ఇంచార్జ్ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో "సోలార్" విప్లవానికి నాంది

-భవిష్యత్తు అంతా సోలార్ పవర్ దే..
-ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంక్ లోన్ అవకాశం
-జిల్లా ప్రజలు సేవలు సద్వినియోగం చేసుకోవాలి
-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
-అట్టహాసంగా 'విజేత సోలార్ సర్వీస్' ప్రారంభం..
- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేన

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

భద్రాద్రిలో "సోలార్" విప్లవానికి విజేత సోలార్ అండ్ మార్కెటింగ్ సర్వీస్ ఏర్పాటుతో నాంది పలికింది. పిఎం సూర్యాఘర్ యోజన పథకం ద్వారా కోటి గృహాలకు సోలార్ పవర్ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల అధీకృత డీలర్షిప్ కలిగి విజేత సోలార్ సర్వీస్ అధినేత వై.వెంకటేశ్వరరావు సారధ్యంలో నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాంత ప్రజలకు తన సేవలు అందించేందుకు ముందుకొచ్చింది. ఇప్పటికే ఈ సంస్థ హైదరాబాద్, విజయవాడ, కొదాడ, అమలాపురం ప్రాంతాల్లో సేవలు అందిస్తోంది. చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ బై పాస్ వద్ద ఏర్పాటు చేసిన ఈ సోలార్ సర్వీసు ఆఫీస్ ను కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం ప్రాంత ప్రజల్లో పునరుత్పాదక శక్తి వినియోగంపై అవగాహన పెంచుతూ, పర్యావరణహిత సాంకేతిక పరిష్కారాలను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'విజేత సోలార్ మార్కెటింగ్ సర్వీస్' కేంద్రం నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. గత కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా సోలార్ ఎనర్జీ వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ కూడా ఆ దిశగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. ఇళ్లలో, వ్యవసాయంలో, వ్యాపారాల్లో సోలార్ వినియోగం పెరిగితే విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా, గ్రిడ్‌పై భారం కూడా తగ్గుతుందని, కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు అందిస్తున్నా వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవగాహన ఇంకా పల్లె ప్రాంతాల్లో అవసరమని చెప్పారు. ఈ సందర్భంలో విజేత సోలార్





వంటి సంస్థలు మంచి మార్గదర్శకత్వం అందిస్తే ప్రజలకి మరింత మేలు జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి సంస్థ పాత్ర ఉండాలని, సోలార్ ప్యానెల్స్ వినియోగం వాతావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గిస్తుందని వివరించారు.విజేత సోలార్ అండ్ మార్కెటింగ్ సర్వీస్ అధినేత వై.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గృహోపయోగ రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ప్రత్యేక సబ్సిడీ ప్యాకేజీలు అందిస్తోందని, అంతేకాకుండా 90శాతం నుండి వంద శాతం వరకు రుణసదుపాయం కూడా ఉందని, అన్నీ సేవలు ఒకేచోట అందుబాటులో ఉండేలా కేంద్రాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు.జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, చుంచుపల్లి మండల ఎమ్మార్వో కృష్ణ, వ్యాపారవేత్తలు, వివిధ సంఘాల నాయకులు, విజేత సోలార్ నిర్వాహకులు ప్రసాద్, అశోక్, వెంకటేశ్వర్లు, ప్రేమ్, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కూనంనేని వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, పర్యావరణహిత ప్రాజెక్టులపై మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

# గ్రంధాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల కేంద్రంలో టేకులపలి నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి సోమవారం స్థలాన్ని టేకులపల్లి తహసీల్దార్ ఎల్ వీరభద్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ పసుపులేటి వీరబాబు పరిశీలించారు. టేకులపల్లి మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయ భవనం శిథిలమై కూలిపోయే దశలో ఉండడంతో తాత్కలికంగా టేకులపల్లి తహసిల్దార్ భవనం పక్కన బిల్డింగ్ ను కేటాయించారు. అక్కడే నూతన గ్రంథాలయ భవనం కోసం 5 కుంటల స్థలం కేటాయించారని గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు తెలిపారు. టేకులపల్లి మండలంలో పేద విద్యార్థులు చాలా మంది దూర ప్రాంతాలకు వెళ్ళి కాంపిటేటివ్ ప్రిపేర్ అవుతున్నారని అన్నారు. అధిక ఫీజులు కట్టడం కంటే గ్రంథాలయాల్లో అన్ని రకాల జాబ్ ప్రిపేర్ కావాలని కోరారు. ఈకార్యక్రమంలో టేకులపల్లి గ్రంథపాలకుడు ఆర్ నాగన్న, జిల్లా గ్రంథాలయ ఇంచార్జీ నవీన్కుమార్ పాల్గొన్నారు.

# రాజ్ మహమ్మద్ జాన్ భీ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)-**



మండలపరిధిలోని తిప్పనపల్లి గ్రామంలో రాజ మహమ్మద్ జాన్బీ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంలో రజాక్ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిప్పనపల్లి పంచాయతీ లోని అహ్మద్ నగర్, వెంకటాపురం, తిప్పనపల్లి గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రోగులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు. శాస్త్ర చికిత్స అవసరమైన 15 మంది రోగులకు కంటి శాస్త్ర చికిత్స చేసేందుకు వెంటనే తమ వాహనంలో ఖమ్మం లోని మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా రూ 2 వేలు విలువచేసే ఉచిత ఫ్యామిలీ ప్రివిలైజ్ కూపన్లను ఉచితంగా గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పీకే ఎం ఖాన్, ఐఎన్టి యుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ట్రస్ట్ చర్మన్ పాషా జునేడ్,ఐ ఎన్ టి యు సి సభ్యులు కొమరయ్య, ఎస్కె గౌస్, సీతారామరాజు, మహేష్, రజాక్,వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రెటరీ సిహెచ్ శివ నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ధరావత్ రామారావు, మచ్చా కుమార్, జాకీర్ హుస్సేన్, యాకూబాలి, ఆకుల రాంబాబు, హాస్పిటల్స్ సిబ్బంది దేవేందర్, పాషా, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మదర్స పిల్లలకు దుప్పట్ల పంపిణీ

## -హాజరైన నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్)-**



మున్సిపాలిటీ పరిధిలోని ప్యూన్ బస్తి షాది ఖానాలో నిరుపేద విద్యార్థులకు వివేకవర్ధని విద్యార్థులు సోమవారం దుప్పట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నయీమ్ ఖురేషి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ విద్యార్థులు, వివేకవర్ధని కాలేజీ లో చదువుతున్నఎం.డి. జుబేడ్ ఆలం,సయ్యద్ ఇర్ఫాన్ ఉద్దీన్,మొహమ్మద్. రాయన్,మొహమ్మద్ యాకూబ్ చలికా లంలో నిరుపేదలు చలి నుంచి ఇబ్బంది పడకుండా నిరుపేదలకు దుప్పట్లు పంపిని చేసారు.ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, షమీ, సీనియర్ జర్నలిస్టు వహాబ్, జమీల్,యాకుబ్ ఖాద్రి, బాబర్, ఫరీద్, బాబు జాని ఖాన్, ఎండి జమాల్, పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు జెడ్పీఎస్ఎస్‌లో ఫిజియోథెరపీ క్యాంపు

## -అంగవైకల్యం ఉన్న బాలుడికి ఫిజియోథెరఫీ చేస్తున్న శ్రీజ

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణకు అవసరమైన ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించారు.ఫిజియోథెరఫిస్ట్ శ్రీజ దివ్యాంగుల విద్యార్థులకు ఫిజియోథెరపీ చేసారు. మండల విద్యా శాఖ అధికారి జూంకిలాల్ పర్యవేక్షణలో ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులను గుర్తించి వారంలో రెండు రోజులు సోమవారం, బుధవారాల్లో ఫిజియోథెరపీ క్యాంపు ఏర్పాటు చేస్తునట్లు శ్రీజ పేర్కొన్నారు.ఎముకలు, కండరాలు, నరాల బలహీనతతో శారీరకంగా ఇబ్బందులు పడుతున్నదివ్యాంగులకు ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని ఫిజియోథెరపిస్ట్ శ్రీజ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంబళ్ల లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యాయురాలు నిమ్మగడ్డ ఉమా,మండల రిసోర్స్ పర్సన్స్ రేగళ్ళ సాంబశివరావు, జక్కుల శ్రీనివాస్, స్పెషల్ ఎడ్యుకేటర్ నాగ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం నాలుగో సోమవారం...

-శివాలయాలకు పోటెత్తిన భక్తులు..
-ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాదా వితరణ...
-వైభవంగా నందీశ్వరుడికి పంచామృత అభిషేకం...





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మహాశివుడికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం, ఈ మాసంలో మహాదేవుడును భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైంది విశిష్టమైనదని పురాణాలు చెబుతున్నాయి. కార్తీకమాసంలో భక్తులు నదులు, కోనేరులో పుణ్య స్నానాలు ఆచరిస్తుంటారు. శైవా క్షేత్రాల్లో అరటి దుప్పలు, ఉసిరి, కొబ్బరి చిప్పలు, పిండి ప్రమిదలలో దీపాలు వెలిగిస్తుంటారు. ఈ సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తుంటారు. ఆలయ ప్రాంగణం మొత్తం శివనామస్మరణతో మార్మోగుతుంటాయి. కార్తీక మాసం నాలుగో సోమవారాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. వేకువ జామునే పుణ్య స్నానాలు ఆచరించి ఈశ్వరుడుని దర్శించుకున్నారు. అనంతరం మహిళలు ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్ల వద్ద దీపాలను వెలిగించి పూజలు చేశారు.కార్తీక చివరి సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయ మండలంలో ఉన్న నందీశ్వరుడు స్వామికి సూర్యాస్తమయం తర్వాత ప్రాదోషకాలంలో ప్రత్యేకమైన పూజలు పంచామృత అభిషేకాలు వైభవంగా జరిపించారు. వస్త్రధారణ చేసి పూలతో అలంకరణ చేసి పూజలు, ప్రత్యేక హారతి ఇచ్చారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**-ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాదా వితరణ**

ఆలయ ప్రాంగణంలో దాతల సహాయ సహకారాలతో ఆలయ సిబ్బంది ప్రతి సోమవారం అన్న ప్రసాదా వితరణ కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటారు. సాయి నాగేంద్ర ఎరువుల షాప్ యజమాని జంగాల శ్రీనివాసరావు, వరలక్ష్మి దంపతులు, లాకావత్ శ్రీను, వెంకటలక్ష్మి, కారేపల్లి శ్రీనివాసరావు, నాగలక్ష్మి, వీర మోహన్ రావు, సుధారాణి, నున్న శ్రీనివాసరావు, లక్ష్మి, పెద్దపూడి శ్రీహరి,రోహిణి,వడ్డబోయిన చెన్నారావు దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్తీక మాసం సోమవారం, స్వాముల ఇరుముడి పురస్కరించుకొని అన్న ప్రసాదం స్వీకరించడం కొరకు భక్తులు పోటెత్తారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా అన్ని వసతులను ఆలయ సిబ్బంది- పాలకమండలి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ మాట్లాడుతూ మంగళవారం కార్తీక మాస శివరాత్రి నీ పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణం వైభవంగా జరుగుతుందని, స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా వారి వివరాలు 9959108107 సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలిపారు.

## మాణిక్యం దశ దిశ కార్యక్రమంలో పాల్గొన్నకూరపాటి



అల్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– అల్లపల్లి మండలం మాలా మహానాడు జిల్లా నాయకులు కామల్ల రాంబాబు అమ్మ కామల్ల మాణిక్యమ్మ దశ దిశ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పాల్గొన్న రాష్ట్ర నాయకులు కూరపాటి రవీందర్ హాజరై మాణిక్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సూదాం నాగరాజు. సూదాం నాగార్జున. వాసు. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాలో గురుకుల విద్యార్థులకు గోల్డ్ మెడల్




మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– కరీంనగర్ జిల్లాలో ఈ నెల 15 నుండి జరిగిన ఎస్ జిఎఫ్ 69 వ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో మణుగూరు గిరిజన పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.అండర్ 17 రిట మిక్ ఫెయిర్ కేటగిరీలో విద్యార్థులు ఎం.రమ్య, బి.సహస్ర గోల్డ్ మెడల్ సాధించారు. గెలుపొందిన విద్యార్థినులను ప్రిన్సిపల్ రాణి,ఆర్ సి ఓ అరుణ కుమారి వ్యాయామ ఉపాధ్యాయురాలు వైనాల కావ్య,సరస్వతి, సుజాత, సునీతలు అభినందించారు.

# రైతులు దళారులను ఆశ్రయించవద్దు

-ఎమ్మెల్యే కూనంనేని ,- సొసైటీ చైర్మన్ మండే
-ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేయుటకు ప్రభుత్వం సిద్ధం



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం సహకారం సంఘం పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో గల చాతకొండ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొత్తగూడెం శాసన సభ్యులు కునంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివ మాట్లాడుతూ రైతులు ఎవరు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలియజేశారు. అనంతరం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు పండించిన ప్రతిదాన్ని కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉందని ప్రస్తుత సీజన్లో వరి ధాన్యమునకు సన్న రకాలకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ 2389/- అలాగే దొడ్డు రకమునకు రూ.2369/- లుగా ప్రభుత్వం నిర్ణయించిందని అలాగే సన్న రకాలకు ప్రత్యేకంగా క్వింటాకు రూ.500/- లు బోనస్ కూడా ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు, రైతులందరూ తమ ధాన్యాన్ని పూర్తిగా అరబెట్టుకొని ప్రభుత్వ నియమాలను పాటిస్తూ, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం కింటాకు రూ 500 బోనస్ ఇవ్వటం మంచి పరిణామామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదే విపల్లి మండలం ఎమ్మార్వో శిరీష, ఎంపీడీవో అంకుబాబు, లక్ష్మీదేవి పల్లి మండలం వ్యవసాయ అధికారి రాకేష్, డిటి ఉమామహేశ్వరరావు, మానిటరింగ్ అధికారి శ్రీనివాసరావు ,ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటీ డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాసరావు, రైతులు రావు రమేష్, వల్లభనేని శివప్రసాద్, బొప్పనరావు బాబు, రామగిరి కేశవులు, ఉప్పనూరు బాబు, పంచాయతీ సెక్రెటరీ ఎంఈఓ కృష్ణయ్య, వైద్య సిబ్బంది, రైతులు, సంఘ సిబ్బంది, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగాసీతారాములు దంపతులు



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని నాయకులగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాలు. సత్యనా రాయణ-శివలీల దంపతుల కుమార్తె స్పందన వెడ్స్ సాయి ప్రసన్న వివాహ విందు వేడుకల్లో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దంపతులు. పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## జాతీయ స్థాయిలో టేకులపల్లి ఈ ఎంఆర్ఎస్ విద్యార్థులు ప్రతిభ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి ఈఎం ఆర్ఎస్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ఒడిస్సా రాష్ట్రంలోని 5వ జాతీయ స్థాయి ఈఎంఆర్ఎస్ పోటీలను 11 నుంచి 15వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా టేకులపల్లి ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణవ మాట్లాడుతూ... ఒడిస్సా రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయిలో పోటీల్లో టేకులపల్లి విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం ఈ ఎంఆర్ఎస్ ప్రాతినిధ్యం వహిందన్నారు.

ఇందులో వాలీబాల్ ప్రధమ బహుమతి, జూడోలో వీ రఘు, జీ చరణ్, టైక్వాండో విభాగంలో కే సాయిచరణ్, స్విమ్మింగ్ పీ కిరణ్ నాయక్ గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పీఈటీ మహేష్, ఉపాధ్యాయులు అభినంధించారు.

## విద్యార్థుల సామర్థ్యాల పెంపుకు ఉపాధ్యాయుల కృషి చేయాలి



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– విద్యార్థుల సామర్థ్యాల పెంపు కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. పాల్వంచలోని కేటీపీఎస్ ఏ కాలనీలో గల అభ్యుదయ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అంతేకాకుండా విద్యార్థుల ఫేస్ రికగ్నైజేషన్ విద్యార్థుల ఆదర్శ శాతం తదితర హాజరు శాతం తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని రెగ్యులర్గా మెనూ పాటించాలని అలాగే విద్యార్థులకు రాగి జావ ను మాత్రం తప్పనిసరిగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఎంఈఓ శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ఎర్రజెండా

-అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి
-రాజీవ్ యువ వికాస్ జాడ తెలపాలి
-పోడు సాగుదారులపై అటవీ అధికారుల దాడులు ఆపాలి
-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య



**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)-**
ప్రజా పోరాటాలకు సిపిఎం ఎప్పుడు సిద్ధమేనని.. పేద ప్రజలకు ఎప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. సోమవారం పినపాక మండలం చింతలపాడు గ్రామంలో సిపిఎం శాఖ కార్యదర్శుల సమావేశం జరగింది. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు మార్గదర్శకత్వం చేశారు.గ్రామస్థాయి సమస్యల నుండి జిల్లా స్థాయి ప్రజా సమస్యల వరకు విస్తృతంగా చర్చించి, ప్రజల అభ్యున్నతికి పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై సూచనలు చేశారు. ఇసుక సొసైటీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బోనస్‌లు ఇంకా పెండింగ్‌లోనే ఉండటాన్ని తీవ్రంగా ఖండించారు. ఇసుక తవ్వకాలలో శ్రమించిన కార్మికులకు సరైన పారితోషికం చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని, వెంటనే పెండింగ్ బోనస్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదలను కాపాడే ప్రభుత్వమైతే, వారి హక్కులను కాపాడాలి గానీ ఇలా నిర్లక్ష్యం చేయకూడదన్నారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. అర్హత ఉన్న పేద కుటుంబాలకు ఇళ్లు కట్టివ్వకపోవడం వల్ల అనేక కుటుంబాలు ఇప్పటికీ గుడిసెల్లోనే జీవనాన్ని కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిజమైన అర్హులకే అందాలని ఆయన స్పష్టం చేశారు.రాజీవ్ యువ వికాసం పథకానికి యువకులు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు ఇవ్వకపోవడం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పథకంపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు.అటవీశాఖ అధికారులు పోడు సాగుదారులపై కొనసాగిస్తున్న దాడులను వెంటనే ఆపాలని, పోడు సాగుపై ప్రభుత్వపు తుది నిర్ణయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు సాగుదారుల జీవనోపాధి రక్షించడంలో పార్టీ తమతో ఉందని భరోసా కలిపించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, మడివి రమేష్ , దడిగల వెంకన్న, శాఖ కార్యదర్శులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై బిఆర్ఎస్ పోరు

-పంటలకు మద్దతు ధర కల్పించాలి
- ఖమ్మం మార్కెట్ వద్ద ఆందోళన
-బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలని లకావత్ గిరిబాబు పిలుపు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై భారత రాష్ట్ర సమితి పార్టీ పోరుబాట పట్టనుందని వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించునున్నట్లు గిరిబాబు చెప్పారు.ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం 8 గంటలకు ఖమ్మం జిల్లా కేంద్రంలోని పత్తి మార్కెట్ యార్డ్ నందు ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని గిరిబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లకావత్ గిరిబాబు పిలుపునిచ్చారు.

## నేడు ప్రత్యేక బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-**
కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో మంగళవారం ప్రత్యేక బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నిరవహించనున్నట్లుచీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ తెలిపారు.సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ పా గౌతం సూచనల మేరకు కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియా లలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు , రిటైర్డ్ కార్మికులు మరియు వాళ్ళ కుటుంబసభ్యులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. కావున కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియా లో పనిచేసే రెగ్యులర్,కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, మెడికల్ కార్డ్ హెూల్డర్స్, వారి 35 సంవత్సరాల పై ఉన్న మహిళా కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వైద్య పరీక్షలకు వచ్చే వారు పరీక్షల కొరకు ఉదయం 9 .00 గంటల నుంచి ప్రకాశం స్టేడియం కి రావాలని తెలిపారు.

## ప్రాచీన యోగ దినచర్య పై అవగాహన సదస్సు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) -**
సింగరేణి సి అండ్ ఎండి బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జిఎం ఏం షాలేం రాజు ఆధ్వర్యంలో జివిటిసి వారి సహకారంతో ఏరియాలోని రుద్రంపూర్ ఆర్ సి ఓ ఏ క్లబ్ లో ప్రాచీన యోగ దినచర్య అవగాహన సదస్సు కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏం షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా సేవాధ్యక్షురాలు జి మధురవాణి హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థలో రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత బాగుంటుందని, దీనిలో భాగముగా ప్రాచీన యోగ దినచర్యను ఏర్పాటు చేయడమైనది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగ ట్రైనర్ షణ్ముఖ శివ చంద్ర, ఉద్యోగులకు ఆరోగ్యం, పురాతన యోగ జీవనశైలి పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో , కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేంద్ర బాబు ఎస్ఓటు జియం జీవి కోటిరెడ్డి డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, జివిటీసీ మేనేజర్ బి లక్ష్మణ్ సేవా సెక్రెటరీ వై అనిత, సేవ కో-ఆర్డినేటర్ సిహెచ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో భగవద్గీత కంఠస్థ పోటీలు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**
పట్టణపరిధిలోని భజన మందిరం రామాలయం లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం భగవద్గీత కంఠస్థ పోటీలు (6 వ అధ్యక్షులు) నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పాల్వంచ పట్టణం లోని వివిధ పాఠశాలల పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు, ఈ పోటీలలో న్యాయ నిర్ణేతలు గా ఎస్ఎస్ రంగనాధాచార్యులు, రత్న కుమారీ, చంద్రకళ, సి హెచ్ కవిత, వి ఝాన్సీ లక్ష్మి, వ్యవహ రించారు. శిశు విభాగం నుండి మొదటి విజేతగా పి శ్లోకప్రియ (డిఏవి పాఠశాల),ద్వితీయ విజేతగా ఎం హేమంత్(లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల), తృతీయ విజేతగా లక్ష్మీ శ్రీనాధ్(లిటిల్ ఫ్లవర్స్ పాఠ శాల),ప్రాథమిక విభాగం నుండి మొదటి విజేతగా ఆర్ అక్షర( నవభారత్ పాఠశాల), ద్వితీయ విజేతగా బి దృవతేజ(శ్రీ చైతన్య టెక్నో పాఠశాల), తృతీయ విజేతగా బి లోహిత్(శిశు మందిర్ పాఠశాల), మాధ్యమిక విభాగం నుండి మొదటి విజేతగా ప్రియ భార్గవి(శిశు మందిర్ పాఠశాల), ద్వితీయ విజేతగా %ూ% అనుపమ(శిశు మందిర్ పాఠశాల), తృతీయ విజేతగా డి హరిణి(శిశు మందిర్ పాఠశాల),ఉన్నత విభాగం నుండి మొదటి విజేతగా పి చూడామణి (నవభారత్ పాఠశాల), ద్వితీయ విజేతగా ఎం మోహన్ రాజ్ తేజ్ (జడ్పీహెచ్ఎస్) పాల్వంచ),తృతీయ విజేతగా ఎస్ కే అమీరుద్దీన్(జడ్పీ హెచ్ ఎస్ పాల్వంచ) ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అథిదిగా ప్రముఖ వైద్యులు కిరణ్ కుమార్ పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చిలుకూరి నాగేశ్వరరావు, జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధరి సీత, జిల్లా సహ కార్యదర్శి కొమ్ము నరేష్, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్, వింజమూరి మురలీకృష్ణమాచార్యులు, జిల్లా సాప్తాహిక్ మిలన్ ప్రముఖ్ శ్రీరామోజు మధుసూదనా చారి, పాల్వంచ ప్రఖండ అధ్యక్షులు గుగులోతు లింబా నాయక్, ప్రఖండ కార్యదర్శి దాసరి మాధవరావు, ప్రఖండ ఉపాధ్యక్షులు చల్లా లింగన్న, ప్రఖండ ప్రఖండ సహ కార్యదర్శి వేములపల్లి ప్రవీణ్ , ప్రఖండ సహ కార్యదర్శి భూక్యా మోహన్, ప్రఖండ బజరంగ్దళ్ సంయోజక్ రామగిరి ప్రసాద్ , ప్రఖండ మాతృ శక్తి సంయోజక మంద వెంకటరమణ, రేగళ్ల శ్రీను , చంద్ర నరసింహారావు,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు

-పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**
కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా వైభ వంగా సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రధాన పూజారి కందాల సింహాద్రి ఆనందకుమా రాచార్యులు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. సుమారు 40 దంపతులు పీటల మీద కూర్చొని వ్రతం ఆచరించారు.ఈ పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు కిలారి సుజాత, సత్యవతి, సావిత్రి, అన్నపూర్ణ, లోగాని విజయ, రాణి, కళావతి, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, వై వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్ పాల్గొన్నారు.

# రైతు కొనుగోలు చేసిన ప్రతీ వస్తువుకు రశీదు ఇవ్వాలి

### -కూసుమంచి ఏడీఏ యం.సతీష్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రైతులు కొనుగోలు చేసే ప్రతీ వస్తువు కు డీలర్లు రశీదులు ఇవ్వాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో సోమవారం డీలర్ల సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డీలర్లు రిజిస్టర్ నిర్వహణ ను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతీ రోజు స్టాక్ వివరాలను నోటీస్ బోర్డుల పై ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రభుత్వం అనుమతి పొందిన విత్తనాలు, ఎరువులను మాత్రమే విక్రయించాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారి పై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ.ఏఈవోలు అరవింద్,అవినాష్,దుర్గ



భవాని,శిరీష, డీలర్ల సంఘం ప్రతినిధులు దీరావత్ రాధాకృష్ణమూర్తి, గెల్లా వెంకటేశ్వరరావు,బి రాముడు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మోటాపురం గ్రామంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం రాధా,ఎంఈఓ లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నెట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలో మోడల్ విద్యార్థి ప్రతిభ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్ 17)స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన నెట్ బాల్ పోటీలో సింగరేణి మోడల్‌స్కూల్ విద్యార్థిని ప్రవల్లిక ప్రతిభ చూపింది. నెట్ బాల్ అండర్-19 విభాగంలో ఖమ్మం జిల్లా జట్టు నుండి ప్రాతినిధ్యం వహించిన ప్రవల్లిక గోల్డ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ ఇలియాట్ ప్రేమ్‌కుమార్ తెలి పారు. పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యతో పాటు క్రీడల వంటి అంశాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పీడీ మూసా మోహినుద్దీన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# హామీల అమలులో పాలకుల విఫలం

### -నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి - సీపీఐ(ఎం)

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 17) ఎన్నికలలో గట్టెక్కటానికి ఇచ్చిన హామీలు అమలు చేయటంలో పాలకులు విఫలమైనారని సీపీఐ(ఎం) జిల్లాకార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు లు విమర్శించారు. సోమవారం కారేపల్లి మండలకమిటీ సమావేశం ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలుకు నోచుకోలేదని, కొన్ని హామీలు పాక్షికంగా అమలు చేసి పూర్తి అమలు చేసినట్లు ప్రకటించుకు ంటున్నారన్నారు.రైతు రుణమాఫీ మధ్యలోనే ఆగిందని, రబీ సీజన్ బోనస్ వేయలేదని,రైతు భరోసా ను ప్రభుత్వం భారంగా భావిస్తుందన్నారు. తుఫాన్‌తో చేతికి వచ్చిన పంటలు తుడిచిపెట్టుక పోయాయని,పత్తి రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడన్నారు. పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవల్సిన కేంద్ర, రాష్ట్రాలు ఆ దిశగా చర్యలు చేపట్టక పోవటంతో విచారకమన్నారు. కేంద్రలోని మోడీ ప్రభుత్వం ప్రజలను మతం మత్తులో ఉంచి ఉద్రిక్తలతో అధికారం కాపాడుకుంటుందన్నారు.ఉద్రిక్తల మధ్య బీజేపీ తన కార్పొరేట్ శక్తులకు ప్రజల ఆస్తులను కట్టపెడుతుందన్నారు. దేశంలో ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయని,



ఎన్నికల కమీషన్ కేంద్ర ప్రభుత్వ కీలుబమ్మగా మారిపోయిందని విమర్శించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో ఎన్నికలు బ్యాలెట్ ద్వారా నడుస్తుండగా భారతదేశంలో అనేక అరోపణలు వస్తున్న ఈవీఎంలతోనే నిర్వహిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు,ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్,మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు,రేగళ్ల మంగయ్య, కే.ఉమావతి,అజ్మీర శోభన్‌బాబు ,కేసగాని ఉపేందర్,పండగ కొండయ్య,లక్ష్మన్, తేజావత్ చందర్, కొండల్‌రావు,కరపటి సీతారాములు, రవికుమార్ పాల్గొన్నారు.

# బోధనలు సేవలతో ముందుకుసాగాలి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్17) పేదలు,నిస్సాయులను సక్రమ మార్గంలో ఉంచటానికి బోధనలతో పాటు వారికి సేవలు అందించాలని ప్రముఖ ప్రసంగీకులు జేవీసీ చల్లగుండ్ల రమేష్‌బాబు అన్నారు.సోమవారం కారేపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్‌సమావేశం గేటుకారేపల్లిలోని త్యాగరాజు ఆధ్వర్యంలోని ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో రమేష్‌బాబు మాట్లాడుతూ దేశ ప్రజలందరి యోగక్షేమాల కోసం ప్రతి ప్రార్ధన మందిరంలో ప్రార్ధనలు చేయాలని సూచించారు. రాబోయే క్రిస్టమస్ సందర్భంగా పేదలను ఆదరించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈనెల 18,19,20 తేదిలలో డోర్నకల్‌లో జరుగు ప్రార్ధన సమావేశాకు ప్రముఖప్రసంగికులు వస్తున్నారని దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టీసీసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తన్నీరు మధుసూదన్ రావు, మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్, జాయింట్ సెక్రెటరీ విలియం కేరి,గౌరవ అధ్యక్షులు పాల్ రాజు, గౌరవ సలహాదారుడు బాబురావు,కోశాధికారి మోషే,ప్రచరణ కర్త జయరాజు,ఉపేందర్, రిపోర్టర్ జాషువా, లాజరస్,రాజు, సుదర్శన్,ప్రసాద్, సామేల్,పిన్ని తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పై కేటీఆర్ అహంకార పూరిత వ్యాఖ్యలు సరైనవి కావు లింగాల రవికుమార్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు వివిధ సభలు మరియు టీవీ చానల్స్ లో అహంకార పూరితంగా మాట్లాడటం సరైనది కాదని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు తెలంగాణ బహుజన ఉద్యమ నేత లింగాల రవికుమార్ అన్నారు రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యల పట్ల తెలంగాణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని రవికుమార్ తెలిపారు రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా పార్లమెంట్ సభ్యుడిగా ప్రజాక్షేత్రంలో ఎన్నికై నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ విధానాలపై తన జీవితాన్ని పణంగా పెట్టి ప్రజల తరపున ధైర్యంగా పోరాడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర వహించి నేడు ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తున్నారని రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కవులు కళాకారులు ఉద్యోగులు మీడియా అన్ని వర్గాల వారికి ప్రజా సమస్యలపై పోరాడే స్వేచ్ఛనిస్తూ ప్రజా పాలన చేస్తున్నారని లింగాల పేర్కొన్నారు రాష్ట్రమంత్రిగా పనిచేసి పలుమార్లు శాసనసభ్యులుగా ఎన్నికైన కేటీఆర్ భవిష్యత్తులో ప్రజలకు మరింత చేరువ కావాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై విధానాల పరంగా మాట్లాడి తన హుందాతనాన్ని కాపాడుకోవాలని లింగాల రవికుమార్ హితవు పలికారు.

# లాడ్జి పై మెరుపు దాడి-పలువురి అరెస్టు

### -యాంటి హ్యూమన్ ట్రాకింగ్ యూనిట్ ఇంచార్జీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్,):**

ఖమ్మం -యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏ.హెచ్.టీ.యు),లాడ్జ్ పైన మెరుపు దాడి చేసి ముగ్గురు మహిళ రక్షించడం జరిగింది.మయూరి లాడ్జ్ మయూరి సెంటర్ ఖమ్మం నందు వ్యభిచారం జరుగుతుందని ఖచ్చితమైన సమాచారం తెలుసుకొని షీ-టీమ్, యాంటీ హ్యూమన్ ట్రాకింగ్ యూనిట్ ఇంచార్జీ పోలీస్ ఇన్స్పెక్టర్ శివనాథుల శ్రీనివాస్ అండ్ టీం మయూరి లాడ్జి పైన మెరుపు దాడి చేసే ఇద్దరు ఆర్గనైజర్స్ ను నలుగురు కస్టమర్స్ ను ఖమ్మం రెండో పట్టణ పోలీసులకు అప్పగించడం జరిగిందనీ తెలిపారు



# ఉమ్రా యాత్రికుల మృతి బాధాకరం..

### -వారి మరణం పట్ల ఆర్పివి జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సంతాపం.

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో పలువురు తెలంగాణ వాసులు మరణించడం బాధాకరమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సోమవారం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తపరిచి సంతాపం తెలిపారు. ఉమ్రా యాత్రలో భాగంగా, మక్కా నుండి మదీనా వెళుతున్న బస్సు, అగ్ని ప్రమాదానికి గురై.. అందులో ప్రయాణిస్తున్న 42 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ తన సంతాపం ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సంబంధిత చర్యలు చేపట్టాలని కోరారు.. ప్రమాద ఘటనలో కాలం చేసిన వారికి జన్నత్ నసీబ్ ప్రాప్తించాలని అల్లాహ్ ను దువా ద్వారా కోరారు.వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సూర్య
మంగళవారం 18 నవంబర్ 2025

# కన్నుల పండువగా ఆకుతోట వారి రిసెప్షన్ వేడుక

## –ఆత్మీయులు, అతిరథమహారథుల రాకతో రిసెప్షన్ సందడి






**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

సీనియర్ జర్నలిస్ట్ , టిజెఎఫ్ జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, అరుణ దంపతుల ప్రథమ పుత్రుడు అన్వేషణ తో విధిత ల వివాహ వేడుక అంగరంగ వైభవంగా శనివారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. కాగా అన్వేషణ , విధిత ల రిసెప్షన్ వేడుక ఖమ్మంలోని ఎస్సార్ గార్డెన్స్ లో సోమవారం రాత్రి అట్టహాసంగా జరిగింది.కనుల పండుగ జరిగిన ఈ వేడుకకు ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, వైరా ఎమ్మెల్యే రాందాస్



నాయక్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, కొండ బాల కోటేశ్వరరావు, వార్త రీజినల్ మేనేజర్ జెవి రత్నం దంపతులు, స్తంభాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, ప్రముఖ విద్యావేత్త పారుపల్లి ఉషా కిరణ్, రవి మారుత్ ,మాస్ లైన్ రాష్ట్ర నేత పోటు రంగారావు, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు పార నాగేశ్వరరావు, ఆకుల గాంధీ,మాజీ సోడా చైర్మన్ బి. విజయ్ కుమార్, జర్నలిస్టులు,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నేతలు, నగర ప్రముఖులు, ఆత్మీయులు , అతిరథమహారథులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రజా సమస్యల కోసం పోరాడుతా

## –వైరా కూరగాయల మార్కెట్ రెండు నెలల్లో పూర్తి చేయాలి

## – చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## – జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వైరా సూర్య ఆర్ సి ,ు–



ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వైరాలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వైరా నియోజకవర్గ కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన సమీకృత కూరగాయల మార్కెట్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం కూరగాయల మార్కెట్లో ఉన్న మహిళలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తామని తెలిపారు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరతగతిన నెరవేర్చాలని పెన్షన్లు ఇళ్ల స్థలాలు మహిళలకు త్వరగా వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు ప్రజా సమస్యల కోసం జాగృతి ఎల్లవేళలా పోరాడుతూ ఉంటుందని తెలిపారు అసంతృప్తిగా మిగిలిపోయిన వైరా కూరగాయల మార్కెట్ను రెండు నెలల్లోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులకు ఆమె సూచించారు మూడు సంవత్సరాలైనా కూరగాయల మార్కెట్ పూర్తి కాకపోవడం బాధాకరమని అన్నారు మహిళలు కొన్ని సమస్యలను దృష్టికి తీసుకు వచ్చారని ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కవిత తెలిపారు. హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని ఈరోజే ప్రాజెక్టుల పరిశీలన చేశామని ఆమె తెలిపారుత్వరలోనే జాగృతి కమిటీలు వేస్తామని తెలిపారుఆమె తెలిపారుఈకార్యక్రమంలోజగదీష్ రాష్ట్ర జాగృతి నాయకురాలు మారేపల్లి మాధవి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కోదండరామాలయంలో కోటి దీపోత్సవం

## –సామూహిక లక్ష్మీనారాయణ పూజ

## – మంచు శివలింగ అభిషేకం








**వైరా సూర్య ఆర్ సి:–**

వైరా లోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర కార్తీక బహుళ ద్వాదశి గోవత్స ద్వాదశిఆదివారం రాత్రి 8 గంటలకు "లకు సామూహిక శ్రీ లక్ష్మీ నారాయణ పూజ అత్యంత ఘనంగా భక్తుల మధ్య నిర్వహించారు అమరనాథహిమలింగ అర్చనమంచు శివలింగ అభిషేకం కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సతీష్ కుమార్ చార్యులు శాస్త్రోత్సంగా శివలింగం అభిషేకం నిర్వహించి భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు అనంతరం సహస్ర దీపాలంకరణ 1001 దీపాలు అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు సతీష్ కుమార్ చార్యులు చే మహిళలు వైభవంగా నిర్వహించారు. మరియు కోటి దీపోత్సవం కన్నుల పండుగగా ఆకాశదీపం అనంతరం మహిళలు దీపోత్సవం నిర్వహించారు విశేషముగా ఐశ్వర్య, జ్ఞాన సిద్ధిప్రదకోటి దీపము మరియు ఇష్ట మోక్షసిద్ధి ప్రద శత సహస్ర లక్ష దీపం భక్తులు స్వహస్తాలతో జరిపే మహెూభాగ్యము ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. కార్తీక మాస సహస్ర దీపాలంకరణ వేడుకల్లో మరియు మంచు శివలింగం అభిషేకంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు భక్తులు కార్తీక దామోదర్ ని వెలుగులో అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధన జరిపి తీర్థ ప్రసాదము స్వీకరించి కార్తీక దామోదర్ని కృపకు పాత్రులు అయ్యారు.

# వ్యవసాయ రంగాన్ని దివాలా చేస్తున్న కేంద్ర బిజెపి

## –సిపిఎం వైరా మండల కమిటీ సమావేశంలో భూక్యా వీరభద్రం విమర్శ



**వైరా సూర్య ఆర్సి**

దేశంలో వ్యవసాయ రంగం దివాలా తీసి కార్పొరేట్ వ్యవసాయాన్ని బలపరచడం కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం విమర్శించారు. అమెరికా ట్రంప్ ఒత్తిడికి లొంగి విదేశాల నుంచి, పత్తి, మొక్కజొన్న, రొయ్యలు, తదితర పంటలను దిగుమతి చేసుకొని దేశంలో రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తుందని విమర్శించారు. భౌళ జాతి కంపెనీలకు అనుకూల విధానాలతో దేశంలో వ్యవసాయ రంగం పూర్తిగా దివాలా తీసే విధంగా కేంద్రం కృషి చేయటాన్ని వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని వ్యవసాయ రంగానికి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తూ రైతులకు అండగా నిలబడాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు , సమావేశం వైరా బోడెపూడి భవన్ లో డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు అధ్యక్షత వహించారు, సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, బాజోజి రమణ, మేడ శారద, బాణాల వెంకట్రావమ్మ, సుబ్బారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.